# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
సోమవారం 24, మార్చి 2025 16 పేజీలు







## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

9వ పేజీలో...






# ఈ సారి భద్రాద్రి రామయ్య.. కల్యాణానికి వస్తా

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఈ సారి శ్రీరామనవమి రోజున జరిగే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణానికి అధికార లాంఛనాలతో హాజరై పట్టువస్త్రాలు సమర్పిస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దేవస్థానం తరుపున రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆహ్వానపత్రం అందజేశారు. ముందుగా వేదపండితులు శ్రీస్వామి వారి శాలువాతో సత్కరించి వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని వితరణ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు ఆహ్వానపత్రం అందజేశారు.

భద్రాచలం, ప్రభాతవార్త :

- శ్రీరామనవమి ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తవద్దు
- -అధికారికంగా అన్ని విధాల సహకరిస్తాం
- -మాఢవీధుల అభివృద్ధికి నివేదికలు సమర్పించండి
- -క్యాబినెట్ సమావేశంలో చర్చించి మరిన్ని నిధులు సమకూరుస్తాం

2వ పేజీలో...




# గాడితప్పిన.. వైద్యారోగ్యశాఖ

2వ పేజీలో...

- గాలికి వదిలిన అడ్మినిస్టేషన్
- ప్రైవేట్ ఆస్పత్రుల ఇష్టారాజ్యం
- వైద్యంపేరుతో వసూళ్ల దందా
- లిఫ్ట్‌భారీన పడి చనిపోతున్న బాధితులు
- ఆస్పత్రుల రెన్యూవల్స్ చేయకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి
- వైద్యఆరోగ్యశాఖ అధికారుల పర్యవేక్షణ కరువు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

## వసూళ్లపైన దృష్టి అంతా

ఖమ్మం ప్రభాతవార్త :

జిల్లా వైద్యఆరోగ్యశాఖ గాడి తప్పింది. నివురుగప్పిన నిర్లక్ష్యం వెంటాడుతుంది. అక్రమ సంపదనపై ఉన్న ధ్యాస ప్రజారోగ్యంపై చూపడం లేదు. ఖమ్మం కేంద్రంగా కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు వైద్యం పేరుతో నిలువుదోపిడికి పాల్పడుతుంటే వాటిపై పర్యవేక్షణ లేదు. వందల సంఖ్యలో ఆస్పత్రులు కుప్పలు తెప్పలుగా పెరిగిపోతుంటే అదే స్థాయిలో కొందరు కింది స్థాయి అధికారుల వసూళ్ల పర్వం మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతుంది. డియంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు క్రిందస్థాయి అధికారులు ప్రైవేట్ ఆస్పత్రుల వద్ద పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడు తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవు తున్నాయి. వైద్య ఆరోగ్యశాఖను గాడిలో పెట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సి న అధికారులే మెడికల్ మాఫియాతో చేతులు గడుపుతున్నారు.



# కేసీఆర్, కేటీఆర్.. అనవసర ప్రేలాపనలు

2వ పేజీలో...

- జిల్లాలో బలం పెంచుకుంటున్న టిడిపి
- టిడిపిపై విమర్శలు మానండి మహా ప్రభో
- బీఆర్ఎస్ నేతల వేడుకోలు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :

బీఆర్ఎస్ నేతల అనవసరపు ప్రేలాపనలు జిల్లాలో టిడిపికి కలిసి వస్తున్నాయి.బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ టిడిపిని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్‌లో బీజేపి,జనసేన,టిడిపి కూటమి వల్లే చంద్రబాబు అధికారం చేజిక్కించుకున్నారని లేకుంటే టిడిపి నుంచి గెలిచేవారు కాదని రెండు రోజుల క్రితం కార్యకర్తలను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టిడిపి శ్రేణుల్లో ఆగ్రహా జ్వాలలు తెప్పిస్తున్నాయి. 2023 ఆసెంబ్లీ ఎన్నికల కంటే ముందు ఆంధ్రాలో జగన్ ప్రభుత్వం తిరిగి

## భద్రతా బలగాలపై మావోయిస్టుల మెరుపుదాడి

- -బీజాపూర్ జిల్లాలో మావోల కుట్ర
- -మందుపాతర పేల్చి భద్రతా బలగాలపై దాడి
- -నలుగురు జవాన్లకు తీవ్రగాయాలు

చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌ఘడ్‌రాష్ట్రం బీజాపూర్ జిల్లా భూపాలపట్నం జాతీయ ప్రధాన రహదారిపై గొర్లనల్ల గ్రామ సమీపంలో భద్రతా బలగాల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు మందుపాతర పేల్చారు. భద్రతా బలగాల రాకపై నిఘా పెట్టిన నక్సల్స్ ప్రధాన రహదారిపై ముందస్తుగానే మందుపాతరను అమర్చి ఆదివారం మధ్యాహ్నం ఈ దాడి ఘటనకు పాల్పడ్డారు. ఆ మందు పాతర పేల్చిన అనంతరం



2వ పేజీలో...

# గాడి తప్పిన వైద్యఆరోగ్యశాఖ

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం కేంద్రంగా మెడికల్ దందా వ్యవహారం రోజురోజుకు పెట్రేగిపోతుంది. ఎవరికి వారే యమునా తీరే అన్న రీతిలో వైద్యఆరోగ్యశాఖ నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తూ వెంటిలేటర్‌పై కొట్టుమిట్టాడుతుంది. ఈ శాఖకు తక్షణమే ఉన్నతాస్థాయి అధికారులు తగిన చికిత్స చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**– మెడికల్ మాఫియాకు కొమ్ముకాస్తున్న యంత్రాంగం –**

ఖమ్మంలోని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు విచ్చలవిడిగా అవసరానికి మించి చికిత్సలు అందిస్తూ అమాయకులైన నిరుపేద మధ్య కుటుంబానికి చెందిన బాధితుల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారు. రోజువారీగా లక్షలాది రూపాయలు సొమ్ముచేసుకుంటూ బ్లాక్ దందాకు పాల్పడుతున్నారు. ఎక్కడ కూడా కనీసం చికిత్సలకు సంబంధించిన బోర్డులు, పేషంట్లకు కనిపించడం లేదు. ఎంత ఫీజు వేస్తున్నారో ఎంత చార్జీ చెల్లించాలో రూమ్స్‌కు చెల్లించాల్సిన డబ్బులు శస్త్ర చికిత్సలకు అయ్యే చార్జి ఐసియు, వెంటిలేటర్, డాక్టర్ ఫీజు, వివిధ వైద్య పరీక్షలకు అయ్యే చార్జీ ఎంతో బోర్డులపై ప్రదర్శించి రోగులకు వారి బంధువులకు కనిపించే విధంగా ఎంట్రన్స్‌లో ప్రదర్శించాల్సి ఉంటుంది. కాని రోగులను మరింత భయభ్రాంతులకు గురిచేసి జబ్బు ఒక్కటైతే దానికి పదిరెట్లు జబ్బు ఉందని దానికి తోడు అదనంగా ఇతర జబ్బులు తోడయ్యాయని తమ వద్ద వైద్యం చేయడం కష్టమని అదిలాబాద్‌కు వెళ్లాలని సలహా ఇస్తూనే ఇంత ఫీజు చెల్లిస్తే తమ వద్ద వైద్యం అందిస్తామని అందుకు రోగి బంధువులు సంతకాలు చేయాల్సి ఉంటుందని వారిలో మరింత భయాన్ని రేకెతిస్తూ లక్షలాది రూపాయలు ముందుగానే వసూళ్లకు పాల్పడుతున్నారు.డాక్టర్ల ఫీజు,నర్సింగ్ ఫీజు, మెడికల్ బిల్లు, ఇతర డాక్టర్లఫీజు, ల్యాబ్‌కు సంబంధించిన పరీక్షలు ఇలా ఒకటికి పది రకాల ఫీజులు జోడించి అవసరం లేకపోయిన వైద్య పరీక్షలు నిర్వహించి ఎవరికి వారుగా పిండికుంటున్నారు. సిటిస్కాన్, ఎంఆర్ఐ, రక్తపరీక్షలు, సంబంధించిన ఫీజులో పర్సంటేజిలు అందినకాడికి దోచుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలి ఇష్టానుసారంగా అదనంగా బెడ్లు వేస్తున్నారు. రెండు రోజులు ఉండాల్సిన పేషెంట్‌ను వారాలు తరబడి ఆస్పత్రుల్లోనే ఉంచుకుంటూ పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత పెద్ద ఎత్తున ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు తుంగలోతొక్కి ఆస్పత్రులు నిర్వహిస్తుంటే కనీసం వాటిని పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. వారితో ములాఖత్ అయి నెలలు వారిగా చేతులు తరుముకుంటున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**– ఆస్పత్రికి వచ్చిన రోగుల ప్రాణాలు గాలిలోనే –**

ప్రాణాలు కాపాడుకోవడం కోసం రోగాన్ని నయం చేసుకొని ఇంటికి వెళ్లాల్సిన బాధితులు ఆస్పత్రుల్లోనే ప్రాణాలు కొందరు కోల్పోతున్నారు. లక్షలకు లక్షలు బిల్లులు వేసే కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు కనీసం లిఫ్ట్‌లు పనిచేస్తున్నాయా లేదా కరెంట్ పోతే జనరేటర్ వేసి నడిపించలేని ఆస్పత్రులు అనేకం ఉన్నాయి. 24గంటలు లిఫ్ట్ నడవడం వల్ల కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందని లిఫ్ట్ బంద్ చేసి రోగులను ఐదంతస్తుల వరకు పైకి క్రిందికి ఎక్కిస్తున్నారు. కాలం చెల్లిన కొన్ని లిఫ్ట్‌లు పనిచేయడం లేదని తెలిసి కూడా మరమ్మత్తులు చేయడం లేదు. ఏదో ఒక సందర్భంలో లిఫ్ట్ వల్ల ఇబ్బందులు వస్తాయని తెలిసి కూడా వాటిపై దృష్టి పెట్టకుండా సంపాదనపై ఉన్న ధ్యాస ఆస్పత్రి నిర్వహణపై లేకుండా పోయింది. కొందరు డాక్టర్లు మేనేజ్‌మెంట్ వద్ద నెలవారి ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. మేనేజ్‌మెంట్ యాజమాన్యం డబ్బుపై ఉన్న శ్రద్ధ ఆస్పత్రి నిర్వహణపై లేకుండా పోయింది. ఖమ్మంలో గత కొంత కాలంగా లిఫ్ట్ ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్న కూడా ఆస్పత్రుల పనితీరుపై మార్పు రావ డం లేదు. పోలీసులు గాని ఇటు వైద్యశాఖ అధికారులు గాని కఠినంగా వ్యవహరించి ఉంటే ఇటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ఉంటాయి. రోగుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్న పట్ట నట్టుగా వ్యవహరిస్తున్నారు. కంప్లైంట్ రాకుండా బాధి తులకు డబ్బు ఆశ చూపి ప్రాణాలను డబ్బుతో కోనేస్తు న్నారు. పట్టపగలు ఇటువంటి దారాలు కొనసాగుతుంటే అధికారులు ఏమి చేస్తున్నారో కూడా అంతుపట్టని పరిస్థితి. ప్రజాస్వామ్యా న్ని పరిరక్షించా ల్సిన అధికార యంత్రాంగం అక్రమా ర్కులతో జతకట్టి మరిన్ని ప్రమాదాలు జరిగేందుకు శ్రీకారం చుడుతున్నారు.

**– రోగుల పట్ల అనిశ్చితంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులు –**

అనారోగ్య సమస్య తలెత్తినప్పుడు రోగం నుంచి బయట పడేందుకు దేవుడు లాంటి డాక్టరు వద్దకు వస్తే రోగం నయం కాకపోగా కొత్త రోగం అంటకట్టి ఉన్న పైసలు ఖాజేసి ఇంటికి పంపుతున్నారు. రోగుల పట్ల వారి బంధువుల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారు. డబ్బులు చెల్లింపు అంశంలో ముందు ఒక మాట తరువాత ఒక మాట చెబుతూ అవసరం లేకపోయిన పైసలు చెల్లిస్తూ అప్పులు చేసి మరి వైద్యం చేయించుకుంటున్న కొందరు వైద్యుల్లో మాత్రం కనికరం కనిపించకపోగా డబ్బులు చెల్లిస్తేనే రోగి బయటకు వెళ్లేది అంటూ ఒక వేళ ఎవరైనా మరణిస్తే చచ్చిన శవాన్ని కూడా బయటకు వెళ్లకుండా కొందరు ప్రైవేట్ సెక్యూరిటితో బెదిరింపులకు అవసరమైతే దాడులకు పాల్పడుతున్నారు. డాక్టర్‌ను దేవుడితో కొలిచే ఈ సమాజంలో ఆస్పత్రి అంటేనే గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఏరోజు ఏ సమాచారం వినాల్సి వస్తుందో ఆస్పత్రికి వెళితే డబ్బులు ఎన్ని అవుతా యోనని భయం మరింత పెరిగిపోయి ఆయా కుటుంబ సభ్యులు కన్నింటి పర్వతం అవ్వాల్సిన దుస్థితి ఏర్పడు తున్నాయి. కొందరు వైద్యలు కనీసం వారు వ్రాసే మందులు ఎలా వేసుకోవాలో కూడా చెప్పరు. రోగితో సంబంధం లేకుండానే సంబంధం లేదన్నట్లుగానే వ్యవ హరిస్తున్నారు. రోగిరాగానే ఏమి జరిగిందో తెలుసు కోవడం అవసరమైన పరీక్షలు చేయించడం వాటిని మందులు వ్రాయడం ఇటువంటి వ్యవహారినికే పరిమితం అవుతున్నారు. కనీసం రోగికి సలహాలు, సూచనలు కూడా ఇవ్వడం లేదు. వారికి ఇచ్చిన టార్గెట్ లక్ష్యంగా రోజుకు వంద నుంచి రెండు మూడు వందల వరకు ఓపిలు చూస్తూ రెండు చేతులా సంపాదించుకుంటున్నారు.

**– నిబంధనలు గాలికి వదిలేశారు –**

ఖమ్మంలో రోజురోజుకు విచ్చలవిడిగా ఆస్పత్రులు పుట్టుకొస్తున్నాయి. పాత ఆస్పత్రి నుంచి కనీసం రెన్యువల్స్ కూడా చెల్లించడం లేదు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రెన్యువల్స్ సొమ్ము సంవత్సరాలు తరబడి చెల్లించకుండా ఎగనామం పెడుతున్నారు. గతంలో అనుమతులు పొందిన ఆస్పత్రులు 2025 నిబంధనలకు లోబడి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. బహుళ అంతస్తులు వైద్య సేవలు నిర్వహిస్తూ కనీసం పార్కింగ్ కూడా కనిపించడం లేదు. రెండు మూడు అంతస్థులలో ఎక్స్‌రే వంటి సిటిస్కాన్, ఎంఆర్ఐ వంటి నిబంధనలకు విరుద్దంగా ఏర్పాటు చేస్తున్నారు. మెడికల్ షాపులకు అనుమతులు కొన్ని ఆస్పత్రులకు లేనేలేవు. స్టాండింగ్ పరీక్షలకు అనుమతులు లేకుండానే స్కానింగ్‌లు చేస్తున్నారు. కొన్ని రకాల వైద్య పరీక్షలకు అనుమతులు లేకపోయినా కూడా ప్రతి ఆస్పత్రుల్లో ఇష్టానుసారంగా వైద్య పరీక్షలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సెల్లార్‌లో ఇష్టానుసారంగా వైద్య పరికరాలు ఉంచి రోగుల ప్రాణాలతో ఆటలాడుతున్నారు. నిబంధనలు గాలికి వదిలి మెడికల్ దోపిడికి పాల్పడుతుంటే ఆస్పత్రుల పనితీరు ఎలా ఉందో కూడా పరిశీలించి వాటిపై కేసు నమోదు చేసి సీజ్ చేయాల్సిన అధికారులు ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం నుంచి డబ్బులు లాలూచి పడి ఏమి తెలియనట్లు వ్యవహరిస్తున్నారు.కొందరు క్రింది స్థాయి అధికారులు సిబ్బంది ఎవరికి వారుగా తమ చేతి వాటాన్ని పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఉన్నతాధికారుల పనితీరు సక్రమంగా లేకపోవడంతో క్రింది స్థాయి అధికారుల ఇష్టారాజ్యం గత కొంత కాలంగా పెరిగిపోయింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి వైద్యఆరోగ్యశాఖకు పట్టిన నిర్లక్ష్యపు దోరణి అక్రమ వసూళ్ల బాగోతానికి తగిన చికిత్స చేసినప్పుడే ఈ వ్యవస్థ కొంతైనా గాడిలో పడే అవకాశం ఉంటుంది.

# కేసీఆర్,కేటిఆర్ అనవసర ప్రేలాపనలు

(మొదటి పేజీ తరువాయి..)

అధికారంలోకి వస్తుందని ప్రజల మద్దతు ఉందని ఒక వైపు కేసీఆర్ మరోవైపు కేటిఆర్ ఊదరగొడుతూ ఉపన్యాసాలు చేశారు. ఫలితంగా ఖమ్మం జిల్లాలో టిడిపికి చెందిన ఓట్లు గంపగుత్తగా కాంగ్రెస్‌కు పడ్డాయి. ఫలితంగా బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లాలోని 9స్థానాల్లో తుడ చుకొట్టకపోయింది. భద్రాచలంలో గెలిచిన ఒక అభ్యర్థి కూడా బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఈ రాష్ట్రాన్ని అదునుగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ దానికి అనుకూలంగా మరల్చుకొంది. ఫలితంగా జిల్లాలో బీఆర్ఎస్‌కు పుట్టగతులు లేకుండా పోయాయి.

**– జిల్లాలో టిడిపికి బలమైన ఓటు బ్యాంకు –**

ఉమ్మడి జిల్లాలో టిడిపికి బలమైన ఓటు బ్యాంకు ఉంది. స్వతహాగా గెలవలేకపోయి నప్పటికి గెలుపుఓటములు నిర్ణయించే శక్తి ఆ పార్టీ చేతిలో ఉంది. రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా ఎన్‌టిఆర్ జయంతి, వర్ధంతి చంద్రబాబు పుట్టినరోజు కార్యక్రమాలు లాంటివి విజయవంతంగా నిర్వహిస్తు ఉంటారు. రాష్ట్రంలో ఆ పార్టీ ఎప్పుడు పిలుపు వచ్చిన ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా టిడిపి నిరసన కార్యక్రమాలను గ్రామీణ స్థాయి జిల్లా స్థాయి వరకు నిర్వహిస్తుంది. ఇటీవల కాలంలో ఆంధ్రాలో టిడిపి,జనసేన,బిజేపి పొత్తుతో మహాకూటిమి అధికారంలోకి రావడం జిల్లాలో టిడిపికి మళ్లీ మరింత ఊపునిచ్చినట్లయింది. గత ఆసెంబ్లీ ఎన్నికల్లో 10 నియోజకవర్గాల్లోనూ ఆ పార్టీకి గల ఓటు బ్యాంకును కాంగ్రెస్ అభ్యర్థులు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. దీంతో బీఆర్ఎస్‌కు కోలుకులేని విధంగా దెబ్బతగిలింది. ఖమ్మం నియోజకవర్గంతో పాటు వైరా, మధిర, కొత్తగూడెం,భద్రాచలం, సత్తుపల్లి, అశ్వరావుపేట 7 నియోజకవర్గాల్లో టిడిపికి గట్టి పునాది ఉంది. అలాగే ఇల్లందు, పినపాక, పాలేరు నియోజకవర్గాల్లో మంచి ఓటు బ్యాంకు ఉంది. 2018 ఆసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లి నుంచి సండ్ర వెంకటవీరయ్యను అశ్వరావుపేట నుంచి మచ్చా నాగేశ్వరరావు గెలుపొందారు. ఈ రెండు నియోజకవర్గాలు టిడిపికి గట్టి ఉన్న ప్రాంతాలు. వీరివురు తదనంతరం బీఆర్ఎస్‌లో చేరినప్పటికి అక్కడ టిడిపి క్యాడర్ బలంగానే ఉంది. 2026లో ఖమ్మం కార్పొరేషన్‌కు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలోనే ప్రయోగాత్మకంగా బిజేపి, టిడిపి, జనసేన పార్టీలు కలిసి పోటి చేసి తమ సత్తాను నిరూపించుకోవాలని చూస్తున్నాయి. ఇక్కడ నుంచే రాబోయే ఆసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు తన సత్తా చూపాలని టిడిపి అధినాయకత్వం భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అమరావతి నుంచే ఖమ్మం జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో పార్టీని ఆర్థికంగా పరిపుష్టం చేసి టిడిపి రాజకీయ కార్యకలాపాలను ఉమ్మడి జిల్లాలో క్రియాశీలకంగా పోషించేలా చంద్రబాబు ఆలోచన. సామాజికంగా చూసినప్పుడు బలహీనవర్గాలు కొన్ని తరగతులోని ఓటర్లు మొత్తం టిడిపి వైపే ఉన్నారనేది ఆ పార్టీ నేతల వాదన. దీంతో ఉమ్మడి జిల్లాలో బలమైన నాయకుల జాబితాను తయారుచేసి వారిని పార్టీలోకి ఆహ్వానించడం ద్వారా టిడిపి మరింత బలోపేతం చేయాలని ఆపార్టీ నేతల ఆకాంక్ష. గత ఆసెంబ్లీ ఎన్నికల ముందు చంద్రబాబు ఆరెస్ట్‌పై కేసీఆర్, కేటిఆర్ చేసిన వ్యాఖ్యానాలపై టిడిపి వర్గాల్లో ఇంకా వ్యతిరేకంగానే ఉంది. ఈ దశలో తిరిగి మళ్లీ రెండు రోజుల క్రితం టిడిపిపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యానాలు బీఆర్ఎస్ శ్రేణులను ఇబ్బందులకు గురిచేస్తోంది. గత ఎన్నికల ముందు కేసీఆర్, కేటిఆర్‌లు ఆంధ్రా రాజకీయాలపై మాట్లాడకుండా ఉండి ఉంటే తాము విజయం సాధించేవారమని మళ్లీ అదే పద్దతిని కొనసాగించడంతో తమకు కష్టాలు తప్పేటట్లు లేవని బీఆర్ఎస్ నేతలు ఆందోళన చెందుతున్నారు. దీన్నే అదునుగా భావించి ఉమ్మడి జిల్లాలో టిడిపి సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని భావించడం ఇందులో భాగంగానే తెలంగాణలోని ఉమ్మడి జిల్లాలో కంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం అత్యధికంగా జరగడంతో బీఆర్ఎస్ నేతలకు భయం పట్టుకుంది.

# ఈ సారి భద్రాద్రి రామయ్య కళ్యాణానికి వస్తా !

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ... శ్రీరామనవమి ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తవద్దన్నారు. అధికారికంగా అన్ని విధాల సహకరిస్తామని హామీ ఇచ్చారు. మాఢ వీధుల అభివృద్ధి పనులు ఎంత వరకు వచ్చాయని ఆరా తీశారు. త్వరిత గతిన అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని, రానున్న క్యాబినెట్ సమావేశంలో చర్చించి మరిన్ని నిధులు సమకూరుస్తామని అన్నారు. అనంతరం మూడు భాషలతో కూడిన శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.

అదేవిధంగా భద్రాద్రి దేవస్థానంలోని రామాయణ పారాయణదారులు ఎస్టీజీ అంతర్వేది కృష్ణమాచార్యులు రచించిన తెలుగు కావ్య ప్రబంధ కథలు పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, భద్రాచలం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, ఏఈవో శ్రావణ్‌కుమార్, ఈఈ రవీందర్, ఈవో సీసీ శ్రీనివాసరెడ్డి, దేవస్థాన స్థానాచార్యులు కే.ఈ.స్థలశాయి, ప్రధానార్చకులు అమరవాది విజయరాఘవన్, వేదపండితులు ప్రసాద్, రామాయణ పారాయణదారులు ఎస్టీజీ అంతర్వేది కృష్ణమాచార్యులు, అర్చకులు అమరవాది కృష్ణమాచార్య శ్రీకాంత్ పాల్గొన్నారు.

# గిరిజన మ్యూజియంను కనువిందు కలిగేలా ముస్తాబు చేయడం సంతోషం

**-శ్రీరామనవమికు సీఎం చేతులమీదుగా ప్రారంభించేలా ప్రయత్నిస్తా: మంత్రి పొంగులేటి**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

అంతరించిపోతున్న ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు ఖండంతరాలకు తెలిసే విధంగా ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను పర్యాటకులకు కనువిందు కలిగేలా ముస్తాబు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజి యంను సందర్శించి మ్యూజి యంలో చిత్రీకరించిన గిరిజనులకు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలను మ్యూజి యం బయట ఉన్న పాతకాలపు ఇండ్లను సెల్ఫీ పాయింటును మరియు పాతకాలపు ఆభరణాలను కల్చర్ కు సంబంధించిన ప్రతి వస్తువును ఆయన తిలకించిన అనంతరం మాట్లాడుతూ గిరిజన మ్యూజియంను



సందర్శించగానే నాచిన్ననాటి రోజులుగుర్తుకు వస్తున్నా యని, పాతకాలపు ఆదివాసి గిరిజ నులకు సంబంధించిన కట్టుబొట్టు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కళ్లకు కట్టినట్లు ప్రతీది పెయింటింగ్ రూపంలో చిత్రీకరణ రూపంలో సహజంగా అమర్చడం చాలా బాగుందని, మ్యూజియంలోని అన్ని పెయింటింగ్ చిత్రాలు సహజంగా ఉన్నట్లు చిత్రీకరించడం పాత తరం గిరిజనుల సంస్కృతికి అద్దం పట్టినట్లు ఉందని, చిన్నారులకు ఆటవిడుపుగా క్రీడా ప్రాంగణం యువకులకు బాక్స్ క్రికెట్, సరదాగా బోటింగ్ చేయడానికి చెరువును నిర్మించడం కూడా మ్యూజియానికి అందం చేకూరిందని, ఇంత అందంగా మ్యూజియంలో ముస్తాబు చేసిన అధికారులను అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. తప్పనిసరిగా శ్రీరామనవమికు తెలంగాణ ముఖ్యమంత్రి చేత ప్రారంభించడానికి ప్రయత్నాలు చేస్తామని అన్నారు. అనంతరం మ్యూజియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్లు సెల్ఫీ ఫోటో దిగారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ప్రాజెక్టు అధికారి బి రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, సీఈవో నాగ లక్ష్మి, డి ఆర్ డి ఓ విద్యాచందన, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్ యూనిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా బలగాలపై మావోయిస్టుల మెరుపుదాడి

(మొదటి పేజీ తరువాయి..)

భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు. ఇరువురి మధ్య కొద్దిసేపు కాల్పులు జరిగాయి. అనంతరం ఆ ప్రాంతం నుంచి మావోయిస్టులు వెను తిరిగారు. దాడి ఘటన తెలుసుకున్న బస్తర్ ఐసీ పీ.సుందర్‌రాజ్, బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్, అదనపు బలగాలను ఘటన స్థలానికి పంపించారు. అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గాయపడిన జవాన్‌లను జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# మైనర్ బాలికపై కొంతకాలంగా యువకుని అత్యాచారం

- యువతి గర్భవతి కావడంతో ముఖం చాటేసిన యువకుడు
- ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేయని ఎస్ఐ
- న్యాయం చేయాలని కోరుతూ వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన యువతి
- రక్షించిన స్థానికులు పోలీసులు
- పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా
- ఎట్టకేలకు ఫోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

ఎర్రుపాలెం మార్చి 23 ప్రభాతవార్త :



నిరుపేద కుటుంబానికి చెందిన మైనర్ బాలికను ప్రేమ పేరుతో లోపరుచుకొని గర్భవతిని చేసి ముఖం చాటేయేగా తనకు న్యాయం చేయాలని యువతి వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి బాధ్యత మైనర్ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మైనర్ బాలిక (17) ను ఇదే గ్రామానికి చెందిన ముల్లంగి జమలయ్య అనే యువకుడు ప్రేమ పేరుతో లోపరుచుకున్నాడు. బాధితురాలికి తల్లి లేకపోవడం తండ్రి కూలి పనులు చేసుకుని జీవన సాగిస్తున్న పరిస్థితి. వీరి కుటుంబ స్థితిని ఆసరాగా చేసుకొని నిందితుడు బాలికపై అనేకమార్లు అత్యాచారానికి పాల్పడగా, ప్రస్తుతం బాలిక గర్భం దాల్చింది. ఈ విషయమై బాలిక తండ్రి ఇతర బంధువులు కుటుంబ సభ్యులు నిందితుడైన జమలయ్యను ప్రశ్నించగా ముఖం చాటే యడంతో పాటు తనకు బాలికకు ఎటువంటి సంబంధం లేదని తనపై దుష్ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నడం జరిగింది. దీంతో మైనర్ బాలిక కు న్యాయం చేయాలని కోరుతూ శనివారం ఎర్రుపాలెం పోలీసులను ఆశ్రయించగా, బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదును ఎస్ఐ



వెంకటేష్ తీసుకోవడానికి నిరాకరించినట్లు బాధితురాలు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. కాగా తనకు న్యాయం జరగడం లేదని, తన కేసును తారుమారు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్న సమాచారంతో ఆవేదనకు గురైన బాలిక ఆదివారం ఎరుపాలెం పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న వాటర్ ట్యాంకు ఎక్కి ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించింది. విషయాన్ని గుర్తించిన స్థానికులు గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతోపాటు బాలికను నచ్చచెప్పే రీతిలో వ్యవహరించడం ఈ క్రమంలో అక్కడికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహకారంతో బాలికను కిందికి దించారు. కాగా పోలీసులు మైనర్ బాలికకు అన్యాయం చేసిన వ్యక్తికి వంతపాడుతూ అతని ద్వారా బలమైన ప్రలోభాలకు లొంగి కేసు నమోదు చేయకపోవడం పై తీవ్ర ఆగ్రహ ఆవేశాలకు గురైన గ్రామస్తులు బాధితురాలు బంధువులు పోలీస్ స్టేషన్ ఎదుట సుమారు గంట పాటు ధర్నా నిర్వహించారు. ఎట్టకేలకు అధికారుల ఆదేశాలతో ఎస్సై వెంకటేష్ బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించి తను ఆరోపించిన వ్యక్తి ముల్లంగి జమలయ్య పై బి.ఎన్.ఎస్ ఆక్ట్ పరిధిలో పలు సెక్షన్ల తో పాటు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇది ఇలా ఉండగా బాధితురాలు నిందితుడు ఒకే సామాజిక వర్గానికి చెంది సమీప బంధువులు గా ఉన్నట్లు తెలిసింది. గ్రామంలో వెలుగు చూసిన ఈ సంఘటన ఆ గ్రామంలో స్థానికంగా ఉన్న పోలీస్ శాఖ లో ఉన్నత స్థాయిలో ఉన్నవారు కేసును నీరు గార్చేందుకు యత్నించారని బాధితురాలు తరపు వారు ఆరోపించడం, అదే క్రమంలో పోలీసులు ఫిర్యాదు తీసుకోకపోవడం వారి ఆరోపణలకు బలం చేకూర్చేదిగా మారింది.



## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో తల్లి, కొడుకు మృతి

దమ్మపేట, ఏజెన్సీ, మార్చి 23 ప్రభాతవార్త :



అశ్వరావుపేట ఖమ్మం జాతీయ రహదారి పై దమ్మపేట మండల పరిధిలోని గాంధీనగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి కొడుకు మృతి సంఘటన ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన తల్లి ఆరిసపల్లి సరస్వతి (65) కొడుకు అరసిపల్లి కృష్ణ (45) తిరువూరు మండలం ముష్టికుంట్ల నుండి ద్విచక్ర వాహనంపై అశ్వరావుపేట మండలం నారవారిగూడెం వస్తున్న సమయంలో ఉదయం గం :9 గంటలకు దమ్మపేట మండలం గాంధీనగర్ వద్ద ఎదురుగా వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో రోడ్డుపై పడిపోయారని తలకి బలమైన గాయాలు కావడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారని ఎస్ఐ తెలిపారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## లారీ,డీసీఎం ఢీ..



మండల పరిధిలోని ముష్టిబండ గ్రామ శివారులో అశ్వరావుపేట ఖమ్మం జాతీయ రహదారిపై తెల్లవారుజామున లారీ డీసీఎం ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతిచెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. దీనితో రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది గాయాలైన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు సహా చర్యలు చేపట్టి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం

- గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు
- విద్యార్థులకు అందుబాటులో సైన్స్ ల్యాబ్‌లు
- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:



అభివృద్ధి సంక్షేమమే ప్రజా పాలనా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు.కామేపల్లి మండలం పాత లింగాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీవై పథకం కింద రూ. 13.50 లక్షలతో నిర్మించి న సైన్స్ ల్యాబ్ ను ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఎంజీఎన్ఆర్ ఇజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను ప్రారంభిం చారు.అదే విధంగా ఆర్.కె పురంలో ఎస్టి ఎస్ డి ఎఫ్ నిధులు రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. స్థలదాత, స్వాతంత్ర సమరయోధుడు దీవెల వెంకయ్య దంపతులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.వారి దాతృత్వాన్ని ప్రశంసించారు. కామేపల్లి స్త్రీ శక్తి భవనం ప్రాంగణంలో ఎంజీఎన్ఆర్ఇజీఎస్ నిధులు రూ.3 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ టాయిలెట్ బ్లాక్ పనులను కూడా ప్రారంభించా రు.అనంతరం జరిగిన సభల్లో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా కచ్చితంగా అమలు చేస్తుందని అన్నారు.ధనిక రాష్ట్రంగా ఉన్నతెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో గత బిఆర్ఎస్ పెద్దలు దివాళ తీయించారని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. చేసిన తప్పులను ఒప్పుకోకుండా ఇందిరమ్మ ప్రభుత్వం పై అర్థం పర్థం లేని ఆవరోపణలు చేస్తున్నారని వాటిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. కుల,మత, ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఇది ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు తమకు ఏ సమస్య ఉన్న ప్రభుత్వానికి నేరుగా చెప్పుకోవచ్చని ఆ సమస్యను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని వెల్లడించారు. సీతారామ భూ నిర్వాసితుల కు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి : ఎమ్మెల్యే కు వినతి పత్రం అందించిన రైతులు సీతారామ ప్రాజెక్ట్ లో భూమి కోల్పోతున్న నిర్వాసితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఎమ్మెల్యే కోరం కు నిర్వాసిత రైతులు వినతి పత్రాన్ని అందజేశారు. బాధిత రైతుల దీన పరిస్థితిని సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ ఎమ్మెల్యేకు వివరించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి



డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు గింజల నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, షేక్ ఫత్తే అహ్మద్, తోటకూరి శివయ్య,మద్దినేని రమేష్ బాబు,కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్‌సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, లకావత్ సునీత లక్ష్మీనారాయణ,మాజీ ఎంపీపీ మాలోత్ సరి రామ్, జరుపల లక్ష్మణ్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపా టి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, నరసింహ నాయక్, డి.రామకృష్ణ, బి.అనురాధ, డి.వేణు, తహసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి. రవీందర్,మండల అగ్రికల్చర్ ఆఫీసర్ తారా దేవి, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, పి ఆర్ ఏఈ అశోక్, కాంట్రాక్టర్లు రామళ్ల రామమూర్తి, భాను, కాంగ్రెస్ నాయకులు మధ్యాహ్నా రమేష్ , దొడ్డిగర్ల ప్రభుదాస్, వివిధ రాజకీయ పక్షాల నాయకులు అమిరినేని వెంకటేశ్వర్లు, పోలూరి రామచంద్రయ్య, భాగం రంగారావు, భూక్య శ్రీను నాయక్, జర్పుల రామారావు, దీవెల రంగయ్య, ఆంగోత్ రమేష్ సాధు, పంచాయతీ కార్యదర్శులు నాగలక్ష్మి, నరసింహం, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, ఈజీఎస్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయుల హృదయాలలో ఉత్తేజం నింపిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లు

**-నేటి మతోన్మాదులను తరిమేందుకు ఇంటికో భగత్ సింగ్ కదలి రావాలి**
**-సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్**



*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*
భరతమాత బానిస సంకెళ్ళ తెంచేందుకు 23 ఏంట్లకే ఉరికొయ్యలను ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, లు భారతీయుల గుండెల్లో ఉత్తేజాని నింపి స్వతంత్ర పోరాటాన్ని బలోపేతం చేశారని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. ఆదివారం షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ 94వ వర్ధంతి సందర్భంగా సిపిఐఎం ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన నిర్వహించిన సందేశ్ యాత్రలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏజే రమేష్ మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలం జరిగిన స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ రాజు గురు సుక్కు దేవ వంటి ఎంతోమంది వీరులు యువకులు తమ ప్రాణాలను బలిదానం చేశారని గుర్తు చేశారు. అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను లెక్కచేయకుండా భరతమాత బానిస సంకెళ్ళ తెంచేందుకు ఉరికొయ్యలను ముద్దాడిన యువకిశోరాలను నేటి పాలకులు విస్మరిస్తున్నారని ఆరోపించారు. దేశంలో మోది అధికారం చేపట్టాక రోజురోజుకి పెరిగిపోతున్న మతోన్మాదాన్ని తరిమికొట్టేందుకు ఇంటికో భగత్ సింగ్ కదలి రావాలని ఏజే రమేష్ పిలుపునిచ్చారు. ఒకే దేశం ఒకే ఎన్నికతో పాటు ఒకే మతం ఉండాలని బిజెపి సూచిస్తుందని బిజెపి ఆర్ఎస్ఎస్ మత విద్వేష ఉచ్చులు యువత పడవద్దని ఏజే రమేష్ కోరారు. డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ వంటి వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు యువతను సమీకరించి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మించాలని కోరారు. మతోన్మాదుల చేతి నుండి దేశాన్ని రక్షించడమే భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ వంటి మహనీయులకు మనమిచ్చే నిజమైన నివాళి అని ఏజే రమేష్ స్పష్టం చేశారు. అనంతరం బ్రిడ్జి సెంటర్ నుండి డీజే విప్లవ గీతాలతో భగత్సింగ్ సందేశ యాత్ర పట్టణ పురవీధుల్లో పర్యటించి పాత మార్కెట్లో గల భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు, పారిల్లి సంతోష్ కుమార్, డి.సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, ధనకొండ రాఘవయ్య, అజయ్ కుమార్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు దారిశెట్టి సతీష్ బాబు, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రవి, నాయకులు భూపేంద్రతో,పాటు పార్టీ కార్యకర్తలు, యువజన విద్యార్థి సంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

**-సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య**



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్ యలమంచి సీతారామయ్య భవనం లో జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94 వర్ధంతి సభ లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ ప్రజా పోరాటాల ద్వారానే పీడిత ప్రజలకు దోపిడీ పీడనల నుండి విముక్తి జరుగుతుందన్న భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్ ల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. భారతదేశ స్వతంత్రం కోసం పోరాడిన అతి చిన్న వయసులోనే బ్రిటిష్ తెల్లదొరలను తరిమికొట్టిన మహా వీరుడు భగత్ సింగ్ రాజు గురుదేవులు భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్నప్పటి నుంచి లౌకిక భావాలతో విస్తృతమైన ప్రజా పోరాటాల ద్వారా బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కులం మతం ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరినీ సంఘటితం చేసి పోరాడారని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజల పక్షాన చివరిదాకా నిలిచి సిపిఎం పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య,కొర్స చిలకమ్మ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొమరం చంటి, మాజీ సర్పంచ్ కల్లూరి దేవి ,మాజీ ఉప సర్పంచ్ గుడ్ల రామ్మోహన్ రెడ్డి, తాతారావు, పూసం సిల్వవ కుమార్, పాండ్రు అచ్చిరాజు, మడకం మహేంద్రనాథ్, శ్రీనివాసరావు, మడకం లక్ష్మి, ఈసకొను రాంబాబు, కల్లూరి వీరభద్రం, నాగరాజు, ధర్మయ్య ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# కార్మికవర్గంకు అన్యాయం చేస్తున్న ప్రధాని మోడీ ప్రభుత్వం



*బూర్గంపహాడ్, మార్చి 24 ప్రభాత వార్త:*
కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న సంక్షేమ చట్టాలు ని భారతదేశం లో బీజేపీ మోడీ ప్రభుత్వం మార్పు చేసి 44 కార్మిక చట్టాలు ను 4 కోడ్ లుగా మార్పు చేసి పెట్టుబడి దారులకు మేలు చేసే ప్రయత్నం మోడీ చేస్తున్నారు అని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నర్సింహా రావు అన్నారు. ఆదివారం బూర్గంపహాడ్ లో జరిగిన ఫివేకం వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సమావేశం లో సింగ్ నర్సింహా రావు మాట్లాడుతూ స్వాతంత్ర పూర్వం నుండి బ్రిటిష్ ప్రభుత్వం తో పోరాటం చేసి స్వాతంత్ర అనంతరం ప్రభుత్వం తో పోరాడి కార్మికులు హక్కులు చట్టాలు సాధించుకున్నాం ప్రస్తుతం మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లు మార్పు చేసి 8 గంటల పని ని మార్పు చేసి 12 గంటలకు మార్పు లు, పర్మినెంట్ జాబ్స్ లేకుండా అవుట్ సోర్సింగ్ పనులు. కనీస వేతనం లేకుండా యాజమాన్యం కి నచ్చిన జీతం ఇచ్చే లా చట్టాలు, గ్రాడ్యూటీ. పెన్షన్ లేకుండా చేయటం చేస్తూ వెట్టి చాకిరీ కి శ్రీకారం చేస్తున్నారు అని అన్నారు. రానున్న రోజుల్లో కార్మికుల లు హక్కులు లేకుండా ప్రశ్నించే హక్కులు లేకుండా చేస్తున్నారు అని అన్నారు, రానున్న రోజుల్లో కార్మికులు మోడీ ప్రభుత్వం విధానలు కి వ్యతిరేకం గా ఉద్యమాలు చెయ్యాలిఅని పిలుపు నిచ్చారు. ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి న రాటి ప్రసాద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాడారి వెంకటేశ్వరావు, వేల్పుల మల్లికార్జున్, బర్ల వెంకటేశ్వర్లు, గడ్డం వెంకటేశ్వర్లు, సుధాకర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్‌కు టీఎన్‌జీవోస్ ఘననివాళులు

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



టిఎన్జీవోస్ సెక్రటరి గగ్గురి బాలకృష్ణ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి పురస్కరించు కుని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు వారి త్యాగాల ఫలితంగానే స్వతంత్రం సిద్ధించిందని అట్టి మహానుభావులఅందరినీ సందర్భోచితంగా మననం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయ పౌరుడు పై ఉన్నదని తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రెజరర్ పడిగ నరసింహారావు మాట్లాడుతూ ఆయుధమే ఊపిరిగా ఆంగ్లేయులపై అలుపెరుగని పోరాటం చేసి అతిపిన్న వయసులో ఉరి తీయబడ్డ స్వతంత్ర సమరయోధుల్లో అగ్ర అగ్రగన్యుడు భగత్ సింగ్ అని, నేటి యావత్ భారతదేశం మొత్తం గుర్తించవలసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు లింగమూర్తి,గాంధీ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలం తహసిల్దార్ కార్యాలయంలో ఆదివారం భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు 83 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కొరకు పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వం అని, ఈ చెక్కులను కుటుంబ అవసరాల నిమిత్తం ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఆరై వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా అబ్బులు, మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, మట్టా శివాజీ, అన్నెం సత్యాలు, దర్శి సాంబశివారావు, వెంకటరమణరెడ్డి, కుంజా శ్రీను, బాలాజీ, శేఖర్, శ్రీకాంత్, రమేష్, నరేంద్ర, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.




# పర్ణశాలను సందర్శించిన భద్రాచలం కోర్టు జడ్జీ శివనాయక్

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు అనుబంధ దేవాలయమైన పర్ణశాల దేవాలయాన్ని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ భద్రాచలం న్యాయమూర్తి శివ నాయక్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ ధ్వజస్తంభం నుండి ఆలయ సాంప్రదాయం ప్రకారంగా మర్యాదపూర్వకంగా స్వాగతించి ఆలయంలోనికి తీసుకొని వెళ్లి స్వామివారి అర్చన నిర్వహించారు. తదుపరి ఆలయ అర్చక స్వాములు వేద ఆశీర్వచనాన్ని అందజేశారు. అనంతరం న్యాయమూర్తి శివనాయక్ పర్ణశాల కుటీరం, నార చీరలు ప్రాంతాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఇంఛార్జి అనిల్ కుమార్, ఆలయ అర్చక స్వాములు శ్రీనివాస రామానుజం,దుమ్ముగూడెం ఎస్సై గణేష్ ఉన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల మండలంలోని సత్యనారాయణపురం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల నాటి (శ్రీసీతారామ ఉన్నత పాఠశాల) పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 1990 -91 సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులందరూ ఈ సమ్మేళన కార్యక్రమంలో హాజరై గత అనుభూతులను నెమరవేసుకుని ఎంతో ఆనందంగా ఆత్మీయ పలకరింపుతో ఆద్యాంతం సాగింది. ఆనాటి విద్యాబుద్ధులు నేర్పిన గురువులు పార్ధసారధి, సుజాత, ఎల్టీ నర్సింహారావు, ఇతర అధ్యాపక బృందాలకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆనాటి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పార్ధసారధి మాట్లాడుతూ ... నాడు గురువులంటే విద్యార్థులకు ఎంతో భక్తి భావం ఉండేవని అన్నారు. ప్రస్తుత రోజుల్లో విద్యార్థులకు గురువులపై అంత శ్రద్ధ కనిపించిన దాఖాలు లేవన్నారు. పూర్వ విద్యార్థులు వారి స్థితిగతులను తెలుసుకుని ఎంతో సంతోషించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ఆత్మీయ పలకరింపుతో ఆహ్వానించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

# అతి చిన్నవయస్సులో అవార్డుకు అందుకున్న చిన్నారి

*భద్రాచలంకల్చరలల్ ప్రభాతవార్త :*



భద్రాచలం కు చెందిన గర్నేపల్లి సాయి రిషిత అనే ఆరు సంవత్సరాలు గల చిన్నారి భద్రాద్రి సాంస్కృతిక వారధి తరుపున ఉగాది ప్రతిభ పురస్కారం అవార్డును ఆదివారం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ప్రముఖ నాట్యచార్యులు చల్లా కొండలరావు చేతుల మీదుగా అవార్డు తీసుకుంది. చిన్నతనం నుంచే అనేక ప్రదర్శనలు ఇచ్చిన సాయి రిషితకు అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని తల్లి తండ్రులు గర్నేపల్లి విజయ్ కుమార్,అనిత తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు చిన్నారికి అభినందనలు, ఆశీర్వాదాలు తెలిపారు.

## సింగరేణిలో చార్జిహాండ్, వెల్డర్ ట్రైనీ అంతర్గత పోస్టుల భర్తీకి రాత పరీక్ష

**కొత్తగూడెం, మార్చి 23 - ప్రభాతవార్త:**

సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న చార్జ్ హ్యాండ్(మెకానికల్),టిఅండ్ఎస్ గ్రేడ్ సి, వెల్డర్ ట్రైనీ, కేటగిరి1 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. చార్జ్ హ్యాండ్(మెకానికల్),టి ఎస్ గ్రేడ్ సీ 20 ఖాళీలకు గాను అర్హులయిన 56 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 50 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వెల్డర్ ట్రైనీ కేటగిరి1లో మొత్తం 14 ఖాళీలకు గాను అర్హులయిన 32 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 31 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం (ఈ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు, జిఎం(పర్స నల్) ఈఈ, సిఎస్ఆర్ ఆర్సి బెనెడిట్ట్ నికోలస్లు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు.ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ మరియు సింగరేణి ప్రధాన



కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో డిజిఎం(పర్స నల్) పి.వేణు గోపాల రావు, ఎస్ఓటు జిఎం (సెక్యూరిటీ) జె.వేణు మాధవ్, పర్స నల్ మేనేజర్ లు కే..ప్రకాశ రావు, బి.సమ్మయ్య, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, విజిలెన్స్ ఆఫీసర్ ఎండి.గౌసుద్దీన్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అథ్లెటిక్స్‌చాంపియన్‌షిప్‌లో ఐదు పతకాలు గెలుపొందిన జిల్లా అథ్లెట్లు







**కొత్తగూడెం టౌన్, మార్చి 23 - ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్వర్యంలో హైదరాబాద్ కొల్లూర్ గౌడియం స్పోర్ట్స్ స్కూలులో శనివారం ముగిసిన రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలలో బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెట్లు 20 మంది పాల్గొని ఐదు పతకాలు గేలుపొందారు. ఇందులో 1 బంగరు పతకాలు, 2 రజిత పతకాలు, 2 కాంశ్య పతకాలు ఉన్నాయని బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు. ఈ సందర్భముగా జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామ రెడ్డి ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టరు జి .యుగంధర్ రెడ్డి, కార్యదర్శి రాజెందర్ ప్రసాద్,రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాదా కృష్ణ, విజేతలను, కోచ్లు పి .నాగేందర్, మల్లికార్జున్ , గిరిప్రసాద్, జి .కృష్ణ, జె.నాగరాజులను అభినందించారు.

## ఘనంగా మహిళా దినోత్సవం ముగింపు వేడుకలు

**రుద్రంపూర్, మార్చి 23 - ప్రభాతవార్త:**





కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ మహిళ కార్మికులకి అంతర్జాతీయ మహిళా దినోత్స వం ముగింపు సభలను ఆదివారం ఎంతో అంగరంగ వైభోగంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా 300 మంది ఈ ముగింపు సభలు పాల్గొని వారు ఆటలు పాటలు గేమ్స్ ఆనందంగా ఈ రోజంతా కూడా గడపడం జరిగింది. తర్వాత ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎంపీఎఫ్ కమిషనర్ కనకమ్మ మాజీ మున్సి పల్ ఛైర్పర్స న్ కాపు సీతమహాలక్ష్మి, పద్మజా కోటిరెడ్డి నేషనల్ హ్యూమన్ రైట్స్ మెంబెర్ అయేషా సుల్తానా, ఫాతిమా రజాక్, మల్లెల ఉష రాణి , అనిత విచ్చేసినటువంటి అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధాన ఉత్స వాలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అధ్యక్షుడు రాసూరి శంకర్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గూడలి యాకయ్య ట్రెజరర్ అనిల్ కుమార్ సెక్రెటరీ సాదిక్ మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ వరదల సమ్మయ్య డ్రైవర్ల విభాగం ఇంచార్జ్ భాష బోయిన రవికుమార్ సూపర్వైజర్ సైకిల్ పాల్గొనడం జరిగింది.

## టీబీ విభాగంలో భద్రాద్రికి రెండో బహుమతి

**కొత్తగూడెం టౌన్, మార్చి 23 - ప్రభాతవార్త:**

రాష్ట్ర స్థాయిలో క్షయ విభాగంలో ఉత్తమసేవలు అందించినందుకు 2024 ఏడాదికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రాష్ట్రస్థాయిలో రెండో బహుమతి లభించింది. శనివారం రాత్రి హైదరాబాద్లో జరిగిన కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ రిజినల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ, రాష్ట్ర క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రాజేశం చేతులమీదుగా డీఎంహెచ్ఎ డాక్టర్ భాస్కర్ నాయక్, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్ అవార్డుతో పాటు ప్రశంసాపత్రం అందుకున్నారు.







**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ప్రజావాణికి జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలి

**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 23 - ప్రభాతవార్త:**



మార్చి 24 వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లి ఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## కొనసాగుతున్న విలేఖరుల ఇండ్ల స్థలాల నిరాహార దీక్షలు

**- మద్దతు తెలిపిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు**

**వనమా రాఘవ**

**కొత్తగూడెం టౌన్, మార్చి 23 - ప్రభాతవార్త:**



పత్రికా విలేకరులు అడుగుతున్న ఇంటి స్థలాల కోరిక న్యాయమైనదని, ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వనమా రాఘవేందర్రావు అన్నారు. గంగాహుస్సే న్ బస్తీలో విలేఖరులకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో చేపట్టిన నిరాహార దీక్షలకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు.గతంలో కొత్తగూడెం పట్టణంలో మాజీమంత్రి వనమా సహకారంతోనే విలేకరులకు ఇంటి స్థలాలు కేటాయించారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం అందజేయడం లేదని ఆరోపించారు. కొత్తగూడెంలో విలేకరుల సోదరులు చేస్తున్న ఉద్యమానికి బిఆర్ఎస్ పార్టీ నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని, ప్రభుత్వం వెంటనే విలేకరులకు కేటాయించిన ఇంటి స్థలాలను మంజూరు చేయాలని, లేదంటే పత్రికా విలేకరులతో కలిసి కొత్తగూడెంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సి పల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ కౌన్సి లర్లు వేముల ప్రసాద్, అంబుల వేణు, రుక్మేందర్ బండారి, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, టీబీజీకేసు నాయకులు కూసాని వీరభద్రం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నవతన్, తొగర రాజశేఖర్, నాగబాబు, తెలుగు అశోక్, దూడల కిరణ్, తాండ్ర శీను, శివ, అరుణ్, కరాటే శీను, మంజుల, సురేందర్, పెయింటర్ రాజేష్, ఆవునురు చంద్రయ్య, వినోద్, సుందర్, జానీ,నిజం, అమరేందర్, బొమ్మిడి రమాకాంత్, బంగువుల శ్రీధర్, లచ్చిరాం, బొట్టు శీను మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో పయనించాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

**ఆళ్లపల్లి మార్చి 23 ప్రభాతవార్త :**



యువత భగత్ సింగ్ ఉద్యమాల స్ఫూర్తిగా అడుగుజాడలలో నడవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని భగత్ సింగ్ 94 వ వర్ధంతి ని పురస్కరించుకొని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ప్రజలకు వాక్ స్వాతంత్రమే కాకుండా, ఆర్థిక సామాజిక రాజకీయ స్వాతంత్రంతో కూడిన సమానత్వం రావాలని భగత్ సింగ్ కోరుకున్నాడన్నారు. ఆయన రచనలు నేటి యువతరం అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న రాజగురు, సుఖదేవ్ లాంటి యువతరాన్ని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి, మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత దేశ ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన వీర యోధుడు భగత్ సింగ్ అని అన్నారు. భగత్ సింగ్ చివరకు పట్టుబడినప్పటికీ క్షమాబిక్ష కోరితే వదిలేస్తామని బ్రిటిష్ వారు అన్నప్పటికీ తలవంచక రాజు గురు సుఖదేవులతో పాటు ఉరుతాడును ముద్దాడి అమరుడయ్యారు అన్నారు. భగత్ సింగ్ ఆశయాలనును నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య వజ్జా పగడయ్య నరెడ్ల రాంబాబు ఎస్కే రహీం యూనిస పాషా దీకొండ మల్లేష్ గుంతోజు శివకుమార్ కాసనబోయిన నరేష్ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు మంత్రి పొంగులేటి హామీ..

### - పది ఎకరాలకు సంబంధించి న్యాయం చేస్తా...



**కొత్తగూడెం, మార్చి 23 – ప్రభాతవార్త:**

జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు పై టి యు డబ్ల్యూ జే (ఐజేయు)ఆధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివారం నాడు కొత్తగూడెం పర్యటనలో భాగంగా కొత్తగూడెం క్లబ్ కు వచ్చిన మంత్రి పొంగులేటిని టి యు డబ్ల్యూ జే (ఐజేయు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నాయకులు జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏర్పుల సుధాకర్, జాయింట్ సెక్రటరీ ఎర్ర ఈశ్వర్, సీనియర్ జర్నలిస్టు (వెలుగు )పోతు రాజేందర్, సుజాతనగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహేష్ కలిశారు. జర్నలిస్టులకు కేటాయించిన పది ఎకరాల భూమికి సంబంధించి ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జర్నలిస్టుల స్థలాలకు సంబంధించి గజానికి 250 రూపాయల చొప్పున ధర నిర్ణయించి అందించాలని ముఖ్యమంత్రికి సిఫారసు విషయాన్ని ఐజేయు నాయకులు గుర్తు చేయడం జరిగింది. అట్టి విషయంపై ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు. అదేవిధంగా కొత్తగూడెం ప్రెస్ క్లబ్ కు సంబంధించి వెంటనే స్థలాన్ని మంజూరు చేస్తానని హామీ ఇస్తూనే పక్కనే ఉన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారికి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు పాల్గొన్నారు.

## జూలూరుపాడులో వ్యవసాయ మార్కెట్ పనులను తక్షణమే ప్రారంభించాలి

**జూలూరుపాడు, మార్చి 23 – ప్రభాతవార్త:**



ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ కు ఉప మార్కెట్ గా ఉన్న జూలూరుపాడు వ్యవసాయ మార్కెట్‌ను శాశ్వతమార్కెట్ గా ఏర్పాటు చేసిపనులను వెంటనే ప్రారంభం చేయాలనీ గిరిజన . రైతు.సంఘాల నాయకులు డిమాండ్ చేశారు ఆదివారం మండల కేంద్రంలో గిరిజన. రైతు.సంఘాల నాయకుల సమావేశం లో పలువుర నాయకులు మాట్లాడుతూ మండలం లో అధిక శాతం మంది రైతులు వ్యవసాయం పై ఆధారపడుతూ జీవనం సాగిస్తున్నారు. ప్రదానంగా వాణిజ్య పంటలైన పత్తి, మిర్చి ని సాగుచేస్తున్నారు. జూలూరుపాడు కు పత్తి మార్కెట్ కు ప్రతిరోజూ వందలాది క్వింటాల కొద్దీ పత్తి, పాల్వంచ, చంద్రుగొండ, భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, సుజాత నగర్,ఏన్కూర్, టేకులపల్లి లాంటి సూదురా ప్రాంతాల నుండి రైతులు పత్తిని తీసుకొచ్చి అమ్ముకోవడం జరుగుతుందన్నారు .అదేవిదంగా ఈ మార్కెట్ లో వందల మంది హమాలీ కూలీలు, చదువుకున్న నిరుద్యోగ యువత కు గుమస్తా లుగా ఉపాధి దొరుకుతుందని, అన్నారు రైతులకు పంటలు అమ్ముకున్న తరువాత నగదు రూపంలో, డబ్బులను తీసుకోని వెళుతున్నారని దూర ప్రాంతాలకు వెళ్ళాలి అంటే వ్యయ ప్రయాసలతో కుడుకొని ఉన్నదని దీని వల్ల ఖర్చు లు పెరిగే అవకాశం ఉన్నదని వారి పేర్కొన్నారు కావున రైతులకు అన్ని రకాలుగా ఉపయోగ కరంగా ఉన్న ఈ మార్కెట్ ను వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపిపనులు వెంటనే ప్రారంభం చేయాలనీ కోరారుఈ కార్యక్రమం లో రాష్ట్ర రైతు సంఘ ఏఐయుకేఎస్ రాష్ట్ర నాయకులు బానోత్ దర్మ నాయక్,లిబీశిలీ వైరా నియోజకవర్గ ఇంచార్జ్ లకావత్ నాగేశ్వరావు, జిల్లా అధ్యక్షులు కేశవ్ నాయక్, గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మధు. భూక్యా రవి నాయక్, శివ నాయక్, ఆదివాసీ నాయకులు ఇర్పా రాకేష్, బొర్రా భాగ్య రాజు, ఉపేందర్ రావు, నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు .

## భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన నాగుల్ మీరా

**జూలూరుపాడు, మార్చి 23 – ప్రభాతవార్త:**



భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సందర్భంగా జూలూరుపాడు మండల కేంద్రంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 23 ఏళ్లకే ఉరికంబాన్ని ముద్దాడి భారతదేశానికి స్వతంత్రం సమయంలో బ్రిటిష్ వారిపై బాంబులతో దాడి చేసి తమదైన శైలిలో ప్రధాన పాత్ర పోషించిన భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్ ను ఆదర్శంగా తీసుకొని యువత ఉద్యమ బాటలో నడవాలని వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజల సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు నిర్వహించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా యువతకు పిలుపునిచ్చారు. భారతదేశం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, ఇలా ఆశయ సాధన కోసం మనం అనేక పోరాటాలు నిర్వహించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు పగడాల అఖిల్, ఎస్కే చాంద్ పాషా, షేక్ బోలే మియా, పసుపులేటి పవన్, చల్లగుండ్ల సతీష్ ,జలది అవినాష్, చింటూ, కొండ సాయి, ఎస్కే కరీం, తదితరులు పాల్గొన్నారు.




## యాచకులకు ఆహార పొట్లాలు అందజేత



**పాల్వంచ టౌన్, మార్చి 23 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ఈ నెల 27 వ తారీఖున గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఖాసిం పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఈరోజు పాల్వంచలో ఉన్నటువంటి యాచకులకి బిర్యానీ ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఖాసిం మాట్లాడుతూ... హీరో రామ్ చరణ్ ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకొని నిండు నూరేళ్లు ఆరోగ్యంతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో. మస్తాన్ ఇర్ఫాన్ సందీప్ సారయ్య హరీష్ శ్యామ్ రుత్విక్ నాగరాజు రవి భాషా సాదు ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్‌కు భారతరత్న అవార్డు ప్రకటించాలి

### - మతోన్మాదుల నుంచి దేశాన్ని రక్షించుకుందాం

### - సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల విశ్వనాథం

**పాల్వంచ టౌన్, మార్చి 23 – ప్రభాతవార్త:**



బ్రిటీష్ పరాయి పాలకుల భరతమాత విముక్తి కోసం నూనూగు మీసాలతో ఉరికయ్యాని ముద్దాడిన షాహిద్ భగత్ సింగ్ కు భారత రత్న అవార్డును ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజు గురు లు 94వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరము ఆయన మాట్లాడుతూ భారత్ దేశానికి స్వాతంత్ర్యం కోసం ఈ దేశ ప్రజలును, యువతను ఏకం చేసి స్వాతంత్ర సంగ్రామంనీ ముందికు తీసుకొని వెళ్లటంలో కీలకపాత్ర పోషించిన భగత్ సింగ్ కు భారత రత్న అవార్డు ప్రకటించకుండా పాలకులు ఆయన పోరాటపటమను అవమానిస్తున్నారని అన్నారు. అమరుల ఆశయాలు ముందుకు తీసుకు వెళుతూ వారు కలలు కన్న దేశాన్ని నిర్మించినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, ఇట్టి వెంకట్రావు, శనగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, వర్క అజిత్, మన్నెం వెంకన్న, చెరుకూరి శేఖర్, మాజీ ఎంపీటీసీ వీర మోహన్ రావు, గుండాల సుజాన్, బీవీ సత్యనారాయణ, శ్రీను, మల్లికార్జున్, వీరన్న, నాగయ్య, లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఆడిటోరియం నిర్మించి కళారంగాన్ని ప్రోత్సహించాలి

**- ముగింపు కార్యక్రమంలో పోతినేని సుదర్శన్ వాసిరెడ్డి**

మధిర మార్చి 23 ప్రభాతవార్త :



నాటక కళా రంగానికి కళాకారులకు పుట్టినిల్లుగా ఉన్న మధిర ప్రాంతంలో ప్రభుత్వం ఆడిటోరియం నిర్మించి కళాకారులకు ప్రోత్సాహకాన్ని అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్, టిడిపి రాష్ట్ర బాధ్యులు డా. వాసిరెడ్డి రామనాథం ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలో గడిచిన మూడు రోజులుగా శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రెండు తెలుగు రాష్ట్రాలు వస్తాయి నాటక పోటీలు ఆదివారం ముగిశాయి. మూడో రోజు కార్యక్రమాల్ని బళ్లారి రాఘవ కళాపరిషత్ అధ్యక్షుడు బొబ్బిళ్ళ పాటి శ్రీకృష్ణ సాయి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలు ప్రారంభించగా, అతిధులు హాజరైన పోతినేని వాసిరెడ్డి



మాట్లాడుతూ, మధిర ప్రాంతంలో ప్రాచీన కళలను కాపాడుకుంటూ భావితరాలకు అంతరించిపోయినట్లు భావిస్తున్న రంగస్థల నాటక రంగాన్ని భావితరాలకు అందించేందుకు జరుగుతున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న కళాకారులను వారిలోని కళ ప్రతిభను ఈ ప్రాంతంలోని యువతలో కళల పట్ల ఆసక్తిని పెంపొందించే దిశగా ఈ ప్రాంతంలో ప్రత్యేక ఆడిటోరియంలో నిర్మించి కళాకారులకు శిక్షణ కల్పించే విధంగా ప్రోత్సాహక కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టాలని అన్నారు. చివరి రోజు పెద్ద ఎత్తున కళాకారులు తమ కల ప్రతిభను ప్రదర్శించగా వారికి ప్రశంస పత్రాలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాపరిషత్ అధ్యక్షుడు గడ్డం సుబ్బారావు గౌరవాధ్యక్షులు పు తుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ గడ్డం శ్రీనివాస్ బాబ్లా , మునుగోటీ వెంకటేశ్వర్లు, మల్లాది హనుమంతరావు, న్యాయ నిర్ణయితలు తాటికొండ నరసింహారావు పాకాల పాటి రోశయ్య చౌదరి, చెన్నారావు తదితరులున్నారు.

# బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించిన పోరాట యోధుడు భగత్ సింగ్

**- భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో దేశంలో పోరాటాలు**

**- దేశ సంపద కొద్దిమంది చేతులోనే కేంద్రీకృతమై ఉంది**

**- బిజెపి మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదకరం**

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జగ్గుల జాన్ వెస్లీ**

బోనకల్, ప్రభాతవార్త :



బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన పోరాటయోధుడు భగత్ సింగ్ అని ఆయన స్ఫూర్తితోనే దేశంలో పోరాటాలు నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తెలిపారు. మండల పరిధిలోనే పెద్ద బీర వల్లి గ్రామంలో స్వతంత్ర సమరయోధుడు విప్లవ వీరుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలను సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభా వేదికపై భగత్ సింగ్ చిత్రపటానికి జాన్ వెస్లీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు సిపిఎం జిల్లా కార్యదర్శి వరకే సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భగత్ సింగ్ వర్ధంతి సభ సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో జాన్ వెస్లీ మాట్లాడుతూ భగత్ సింగ్ ఆనాడు భారతదేశాన్ని పరిపాలన చేస్తున్న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తన ప్రాణాలను అర్పించారన్నారు. దేశ స్వాతంత్రం కోసం ఉరుకంబమెక్కి ప్రాణాలు అర్పించిన పోరాట యోధుడని కొనియాడారు. ఆనాడు భగత్ సింగ్ ఏ ఆశయం కోసం అయితే పోరాటం చేశాడో నేడు ఆ ఆశయాలకు భిన్నంగా పాలకులు పరిపాలన చేస్తున్నారని విమర్శించారు దేశ సంపద మొత్తం కొద్దిమంది పెట్టుబాడుదారుల బూర్జువా కార్పొరేట్ సంస్థల ఆధీనంలో కేంద్రీకృతమై ఉందన్నారు. దేశ ప్రజలందరికీ చెందాలని ఆ విధంగా భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. దేశ సంపద ప్రజలందరికీ చెందాలని భగత్ సింగ్ ఆశ్రయమన్నారు ఎర్రజెండా సమానత్వం కోసం పోరాటం చేస్తుందన్నారు ఎర్రజెండా ముందుకు రాకుండా పెట్టుబడుదారులు అడ్డుకుంటున్నారని ఇది ఎంతో కాలం కొనసాగదాన్ని స్పష్టం చేశారు



మతోన్మాదం పేరుతో బిజెపి దేశంలో ఘర్షణలు సృష్టిస్తుందని విమర్శించారు బిజెపి అనుసరిస్తున్న విధానాలు దేశానికి ప్రమాదకరమన్నారు ప్రజలందరూ ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు అంటరానితనం కోసం అసమానతల నిర్మూలన కోసం ఎర్రజెండా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు నేడు అన్ని రంగాలలో అన్ని వ్యవస్థలలో అసమానతలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు 86 వేల కోట్లు మాత్రమే ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం కేటాయించిందన్నారు విద్య వైద్యం ఉచితంగా ప్రభుత్వం అందించాలని కానీ పాలకులు ఆ విధంగా చేయకుండా పేద ప్రజల జీవితాలతో ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు పరిపాలన చేతకాకపోతే ఎర్రజెండాకు అప్పగిస్తే చేసి చూపిస్తామని సవాల్ విసిరారు ఉస్మానియా గాంధీ ఆసుపత్రిలో పేదలో పిట్టల రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు బోనకల్ మండలం రాష్ట్రానికి ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు పెద్దబీరువల్లి, బోనకల్ మండలం లో జరుగుతున్న పోరాటాల స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం అభివృద్ధికి పోరాటాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం సిపిఎం సీనియర్ నాయకులు ఎనమద్ది సత్యనారాయణ పొన్నం వెంకటేశ్వరరావు చింతలచెరువు కోటేశ్వరరావు లను శాలువాలతో జాన్ వెస్లీ పోతునేని సుదర్శన్ రావు సన్మానించారు. ఈ సభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి ప్రసాద్ సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, మాచర్ల భారతి, బుగ్గ వేటి సరళ, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, కళ్యాణం వెంకటేశ్వర రావు, బండి పద్మ, మాదినేని రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, ఎర్ర శ్రీనివాసరావు, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, దొండపాటీ నాగేశ్వరరావు, వాసిరెడ్డి వరప్రసాదరావు సేలం నరసింహారావు ఐలు రాష్ట్ర నాయకులు ఏడునూతల శ్రీనివాసరావు, మధిర రూరల్, చింతకాని మండలాల కార్యదర్శులు మంద సైదులు రాచబంటి రాము పెద్ద బీరవల్లి సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# గ్రామీణ వైద్యుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**- ఆర్ఎంపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మినేని, బోయినపల్లి**

బోనకల్, ప్రభాతవార్త :



గ్రామీణ వైద్యుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మినేని కొండలరావు, బోయినపల్లి శ్రీనివాసరావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని ముష్టికుంట్ల లో గ్రామీణ వైద్యుల సమస్యలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ మేనిఫెస్టోలో గ్రామీణ వైద్యులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి, గుర్తింపుని ఇవ్వాలని కోరారు. టీజీఎంసీ, ఐఎంఏ కక్షపూరితంగా వ్యవహరిస్తూ గ్రామీణ వైద్యులపై దాడులు చేస్తూ వేధిస్తున్నారని, వెంటనే దాడులు నిలిపివేయాలని కోరారు. గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య అధికారులకు సహాయకులుగా గ్రామీణ వైద్యులను చేర్చి తగిన వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ హుస్సేన్, జెడి ధనమూర్తి, కొంగర గోపి, మండల అధ్యక్ష కార్యదర్శులు బాలు, యంగల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే ప్రతి సొసైటీ పరిధిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ గుగులోత్ డిమాండ్**

బోనకల్, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటకు 2225 రూపాయలు ఇచ్చిన ధరకే కొనుగోలు చేయాలి బోనకల్ మండలం కేంద్రంలో బోనకల్ గ్రామంలో మొక్కజొన్నల కల్లాల వద్ద తిరిగి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న బిజెపి నాయకులు .ఈ కార్యక్రమంలో నాగేశ్వరావు గారుమాట్లాడుతూ మొక్కజొన్న పంటకు నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం 2225 రూపాయలు మద్దతు ధర ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అలసత్వంతో మార్కెట్ తరుపున ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ఖమ్మం జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రైవేటు వ్యాపారస్తులకు తక్కువ ధరకే తమ పంటను అమ్ముకోవాల్సి వస్తుందని బాధపడుతున్నారు రోజుకు ఒక రేటు పెడుతున్న తక్కువ ధరకే ఎగరానికి 40 వేల ఖర్చు వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షం భయంతో ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకోవాల్సి వస్తుంది ఖమ్మం జిల్లాలో సుమారు పది లక్షల ఎకరాలలో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు ప్రభుత్వ అధికారుల అరసత్వం కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారు వెంటనే జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని మొక్కజొన్న కొనుగోలుకేంద్రాలను ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు వీరపనేని అప్పారావు జిల్లా ఓబీసీ నాయకులు గంగుల నాగేశ్వరావు గారు మండల నాయకులు అఖిల్ మరియు రైతులు పాల్గొన్నారు

# నష్ట పరిహారం కోసం నిరీక్షణ

-కన్నీరు పెడుతున్న రైతులు
-చెక్ డ్యాం నిర్మాణం కోసం భూముల సేకరణ
-చెక్ డ్యాం నిర్మాణం పూర్తైనా 8 సంవత్సరాలుగా పరిహారం కోసం పడిగాపులు
-సేకరించిన భూములతో పాటు ఉన్న భూములను రికార్డుల నుంచి తొలగింపు
-పరిహారం కింద రూ.3కోట్ల పైచిలుకు టోకెన్ ఏమైనట్లు..?
-ఆందోళన చెందుతున్న రైతులు
-పట్టించుకోని అధికారులు

కారేపల్లి, మార్చి 22, ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లా కారేపల్లి మండల పరిధిలోగల గేటుకారేపల్లి, విశ్వనాథపల్లి, కామేపల్లి మండలం పింజరమడుగు పంచాయతీలకు సబందించి మొత్తం 61 మంది రైతుల నుంచి 41 ఎకరాల 31 కుంటల భూమినిసేకరించారు. కారేపల్లి మండలం గేటుకారేపల్లి బుగ్గవాగు సమీపంలో చెక్ డ్యాం నిర్మాణం కోసం రూ.5కోట్ల31లక్షలు, కాలువలు రైతుల నష్టపరిహారం నిమిత్తం రూ.30కోట్లు మంజూరు చేశారు. ఈ చెక్ డ్యాం నిర్మాణం కోసం 2016లో అప్పటి మంత్రి తుమ్మల నాగేశ్వరావు హామీతో రైతులు భూములను ఇచ్చారు. నాడు మంత్రిగారు హామీ మేరకు భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామనడంతో రైతులందరూ. స్వచ్ఛందంగా తమ భూములను చైంద్యాం నిర్మాణం కోసం ఇచ్చారు. కానీ చెక్ డ్యాం నిర్మాణం పూర్తైనప్పటికీ భూముల సేకరణ పూర్తై 9 సంవత్సరాలు గడిచినప్పటికీ రైతులకు నేటికీ నష్టపరిహారం చెల్లించలేదు. ఇదిలా ఉండగా రైతులు చెక్ డ్యాం నిర్మాణం కోసం ఇచ్చిన భూములతో పాటు



తమకున్న మిగిలిన భూములను సైతం రికార్డుల నుంచి తొలగించడంతో మొన్నటి వరకు రైతు బంధు పడ్డ రైతులు నేడు ఆ భూములకు రైతుబందు పడకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెక్ డ్యాం నిర్మాణం కోసం తాము భూములు ఇస్తే మిగిలిన తమ భూములను సైతం రెవెన్యూ అధికారులు రికార్డుల నుంచి తొలగించడంఎంతవరకు సమంజసమని తమకు న్యాయం చేయాలని రైతులు ఆందోళనలకు సిద్ధమవుతున్నారు. ఉదాహరణకు గేటుకారేపల్లికి చెందిన చెరుకూరి రామారావుకు చెందిన 2ఎకరాల రెండు గుంటల భూమిని చెక్ డ్యాం నిర్మాణంనకు సంబందించి భూసేకరణలో పాగ మిగిలిన భూమిని సైతం రికార్డుల నుంచి తొలగించడం గమనార్హం. కేవలం ఈ ఒక్క రైతు మాత్రమే కాకుండా వదుల సంఖ్యలో రైతులకు సంబందించిన భూములను భూసేకరణతో నిమిత్తం లేకుండా అధికాంగా భూములను సేకరించనట్లుగా రెవెన్యూ అధికారులు రికార్డుల నుంచి తొలగించి రైతులను తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నారు. కారేపల్లి మండలంనకు సంబందించిన రైతులతో పాటు కామేపల్లి పింజరమడుగుకు చెందిన భూ నిర్వాసిత రైతులు త్వరలో కలెక్టర్ కార్యాలయం ఎదుట తమ గోడును వెలిబుచ్చుకునేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. చెక్ డ్యాం పూర్తైనా పూర్తికానీ కాలువల పనులు వాస్తవానికి కారేపల్లి మండలం బుగ్గవాగు సమీపంలో నిర్మించిన చెక్ డ్యాంతో ఖమ్మం సమీపంలోని రఘునాథపాలెంకు సాగు, తాగునీటి కోసంకోసంవినియోగించాలని నాడు పాలకులు, అధికారులు యోచించారు. కానీ నేడు కేవలం చెక్ డ్యాం పనులు పూర్తి కావడం కాలువల పనులు అసంపూర్తిగా ఉండటం అనుకున్న లక్ష్యం మాత్రం పూర్తికాలేదనే చెప్పొచ్చు. ఇదిలా ఉండగా చెక్ డ్యాం నిర్మాణం కోసం తాము భూములను పరిహారంగా ఇచ్చి సంవత్సరాలు గుడస్తున్నా తమకు పరిహారం మాత్రం చెల్లించలేదని బాధిత రైతులు వాపోతున్నారు. నష్టపరిహారం కింద తాత నాగేశ్వరావు పేరుమీద టోకెన్ నెం. 517121తో 19.6.2020లో రూ.3కోట్ల 11లక్షల 42వేలను ఫైనాన్స్ శాఖకు పంపించారు. ఈ టోకెనక్కు సంబందించి ఇప్పటి వరకు ఎటువంటి డబ్బులు విడుదల కాలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ భూములను పరిహారంగా తీసుకున్న పాలకులు, అధికారులు తమకు నష్టపరిహారం చెల్లించకపోగా ఉన్న భూములను సైతం హాంఫట్ చేశారని దీనిపై పాలకులు, అధికారులు ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై ఇప్పటికే పలుదఫాలుగా స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు తమ గోడును వెల్లబుచ్చుకున్నా ఏ మాత్రం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డెక్ డ్యాం నిర్మాణం కోసం తమ వద్ద నుంచి సేకరించిన భూములకు వెంటనే పరిహారం చెల్లించడంతో పాటు తమకున్న మిగితా భూములకు సంబందించి వెంటనే రికార్డులలో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఆర్డీవో, సంబందిత అధికారులు, ఎమ్మెల్యే, మంత్రి స్పందించాలని లేని పక్షంలో త్వరలో కలెక్టరేట్తో పాటు ప్రజాప్రతినిధుల కార్యాలయాల వద్ద ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. నాడు పరిహారం వెంటనే చెల్లిస్తామని నమ్మబలికి భూములను సేకరించి నేడు రైతులు గొడును పట్టించుకోకుండా నట్టేట ముంచారని ఈ విషయంలో ఎంతటి పోరాటాలకైనా సిద్ధమేనని బాధిత రైతులు తాత నాగేశ్వరావు, దమ్మాలపాటి రాంబాబు, బొగ్గారపు కిషన్రావు, దమ్మాలపాటి సీతయ్య, చెరుకూరి రామారావు, సాయిని పుల్లయ్య, సాయిని శీను తదితరులు స్పష్టం చేశారు.



# జర్నలిస్టులకు మంత్రి పొంగులేటి హామీ..

- పది ఎకరాలకు సంబంధించి న్యాయం చేస్తా...

కొత్తగూడెం, మార్చి 23 - ప్రభాతవార్త:



జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు పై టి యు డబ్ల్యూ జే (ఐజేయు)ఆధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివారం నాడు కొత్తగూడెం పర్యటనలో భాగంగా కొత్తగూడెం క్లబ్ కు వచ్చిన మంత్రి పొంగులేటిని టి యు డబ్ల్యూ జే (ఐజేయు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నాయకులు జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏర్పుల సుధాకర్, జాయింట్ సెక్రటరీ ఎర్ర ఈశ్వర్, సీనియర్ జర్నలిస్టు (వెలుగు )పోతు రాజేందర్, సుజాతనగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహేష్ కలిశారు. జర్నలిస్టులకు కేటాయించిన పది ఎకరాల భూమికి సంబంధించి ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జర్నలిస్టుల స్థలాలకు సంబంధించి గజానికి 250 రూపాయల చొప్పున ధర నిర్ణయించి అందించాలని ముఖ్యమంత్రికి సిఫారసు విషయాన్ని ఐజేయు నాయకులు గుర్తు చేయడం జరిగింది. అట్టి విషయంపై ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు. అదేవిధంగా కొత్తగూడెం ప్రెస్ క్లబ్ కు సంబంధించి వెంటనే స్థలాన్ని మంజూరు చేస్తానని హామీ ఇస్తూనే పక్కనే ఉన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు పాల్గొన్నారు.

# రామయ్య సేవలో సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఎస్పీ వెంట భద్రాచలం సీఐ బరపాటి రమేష్, ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్లు ఉన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

- కొత్తగూడెం క్లబ్లో ముస్లీంలకు ఇఫ్తార్ విందు
- పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి

కొత్తగూడెం, మార్చి 23 - ప్రభాతవార్త:



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం క్లబ్ లో మంత్రి



పొంగులేటి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు బుధవారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, కోనేరు సత్యనారాయణ, నాగేంద్ర త్రివేది, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా నాయకులు పెదబాబు, తదితరులు ఇఫ్తార్ దావత్ లో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సుమారు 2500 మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ ఆర్ఆర్ఆర్ మాట్లాడుతు ముస్లిం సోదరులు రంజాన్ మాస ఉపవాసాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, మైనారిటీ జిల్లా సెక్రటరీ ఎండి గౌస్, రైల్వే బోర్డ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ మసూద్, తలుగు అనిల్, బాలిశెట్టి సుందర్ రాజ్, పోస్ట్ ఆఫీస్ వాసు, కనుకుంట్ల శ్రీను, జనసమతి ప్రసాద్, ఆర్టీఏ బాదర్ల జోషి, టెలికం బోర్డ్ సభ్యులు బోదాసు కనకరాజు, నాయకులు పూనెం శ్రీను, మాధవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిదర్భార్కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

-ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

*భద్రాచలం, ప్రభాతవార్త :*

శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలంలో ప్రతి పేద కుటుంబం సొంతింటి కల నెరవేరడానికి ప్రతి ఒక్క బహు పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి వారి కలను సాకారం చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో అసంపూర్తిగా 117 ఉన్న ఇండ్లను రూ.7,36,50,000లతో పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయకతో కలిసి ప్రారంభించి, లబ్ధిదారులకు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం లబ్ధిదారులకు అందించిన ఇండ్లకు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించి అందించడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేద కుటుంబాలను గుర్తించి 2004 నుండి 2014 వరకు 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుందని, గత



పది సంవత్సరాల కాలంలో ఇల్లు కట్టించిన అసంపూర్తిగా వదిలివేయడంతో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను నెరవేర్చడానికి 1,56 వేల ఇండ్లు అసంపూర్తిగా ఉండడంతో ఇండ్లను పూర్తి చేసి అందించడం జరిగిందని, ఇంకా కొన్ని ఇండ్లు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయించి పూర్తిస్థాయిలో నిర్మించి లబ్ధిదారులకు అందజేస్తామని, ప్రతి పేద వాళ్లకు న్యాయం చేయడానికి మా ప్రభుత్వం ముందు ఉంటుందని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టడానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నామని, అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.387 కోట్లు



మంజూరు చేశారని, ఉగాది లోపు ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. మిగిలిన నాలుగు సంవత్సరాల కాలంలో ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి 20 లక్షల ఇండ్లు లక్ష్యంగా పెట్టుకున్నామని, దశలవారీగా అందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో ప్రతి నిరుపేద గిరిజన కుటుంబానికి తప్పనిసరిగా పక్కా ఇండ్లు నిర్మించి ఇస్తామని, శ్రీ సీతారామ చంద్రుడు ఆశీస్సులతో తప్పనిసరిగా ఈ నియోజకవర్గానికి అభివృద్ధి దిశగా తీసుకుపోతామని అన్నారు.

# చెత్తతో ఇటుకలు తయారు చేయడం ద్వారా గ్రామపంచాయతీకు ఆదాయం

## -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## -రూ.1.40కోట్లతో నిర్మించిన డంపింగ్‌యార్డు ప్రారంభించిన మంత్రి

*భద్రాచలం, ప్రభాతవార్త :*

సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలంలో ఎక్కడపడితే అక్కడ చెత్త పడ వేయకుండా డంపింగ్ యార్డ్ లోనే వేసే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించి వాటి ద్వారా ఇటికలు తయారు చేయడం వలన గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మనుబోతుల చెరువు దగ్గర కోటి 40 లక్షల రూపాయలతో కొత్తగా నిర్మాణం చేపట్టిన డంపింగ్ యార్డ్ ను మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తో కలిసి ఆయన



ప్రారంభించారు. డంపింగ్ యార్డ్ లోని చెత్త సేకరణకు సంబంధించిన పరికరాలు మరియు చెత్తను గ్రైండింగ్ చేసే మిషన్ ను ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి ఇతర రాష్ట్రాల నుండే కాక వివిధ జిల్లాల నుండి ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని అటువంటి దేవస్థానం ఉన్న మన భద్రాచలం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని అన్నారు. ప్రతిరోజు గ్రామపంచాయతీ అధికారులు ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా వార్డుల్లో తిరిగి చెత్తని ఏ విధంగా సేకరిస్తున్నది అధికారులు పరిశీలిస్తూ ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చెత్త అత్యధిక శాతం పేరుకుపోయే అవకాశం ఉండి దోమలు ప్రబలి భక్తులకు మరియు ప్రజలకు అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున, చెత్త తో పాటు వార్డులలోని డ్రైనేజీలలోని పుడికను కూడా తొలగిస్తూ ఉండాలని, డంపింగ్ యార్డ్ కు తరలించిన పొడి చెత్త ప్రతిరోజు రీసైకిలింగ్ చేయాలని, గ్రామపంచాయతీ పరిధిలో తడి చెత్త పొడి చెత్త సేకరణ విషయంలో సిబ్బంది అలసత్వం వహించకుండా ప్రతిరోజు సేకరించే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, శ్రీరామనవమి దగ్గర పడుతున్నందున గ్రామ పంచాయతీకి సంబంధించిన మిగిలి పోయిన పనులు ఏమైనా ఉంటే పూర్తి చేయాలని, శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం కు వచ్చే భక్తులకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చెత్త సేకరణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.

# రాజ్యాంగ రక్షణే ప్రధాన లక్ష్యం

## సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

రాజ్యాంగ పరిరక్షణ కోసం గాంధీయ, అంబేద్కర్ వాదాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని దీన్ని ఒక ఉద్యమంలో కొనసాగించేందుకు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. ఇటీవల బౌద్ధులు కూడా అంబేద్కర్ వాదాన్ని తీసుకొని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఆందోళనకు దిగిన నేపథ్యంలో జాతీయస్థాయిలో కాంగ్రెస్ కూడా ఉద్యమంలో రాజ్యాంగ పరిరక్షణ, గాంధీయవాదం, అంబేద్కర్ వాదాన్ని బలంగా తీసుకెళ్లేందుకు కార్యచరణను ప్రకటించింది అందులో భాగంగా ఖమ్మం నగరంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో ఆదివారం ఇందుకు సంబంధించిన సన్నాహక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూమనదేశ ఉజ్వల



భవిష్యత్తు కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఖమ్మం, పాలేరు నియోజక వర్గాల ఈ కార్యక్రమ ఇన్చార్జ్ ఇంచార్జి రాష్ట్ర రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ మల్ రెడ్డి రాంరెడ్డి అన్నారు. అదేవిధంగా,మధిర, వైరా నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ నేతలకు వివరించారు. ఏఐసీసీ, టిపిసిసి ఆదేశాల మేరకు సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం, జిల్లా స్థాయి సమీక్షా,సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ,టిపిసిసి, జిల్లా అనుబంధ సంఘాల అద్యక్షులు, సిటి,బ్లాక్ మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం, పాలేరు నియోజక వర్గాల జై బాపు, జై భీం, జై సంవిధాన్ ఇంచార్జి రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ మల్ రెడ్డి రాంరెడ్డి తో పాటు వైరా, మధిర నియోజక వర్గాల ఇంచార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్, వైరా,సత్తుపల్లి ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమాయి, మాజీ ఎమ్మెల్సీ లు ,బాలసాని లక్ష్మీ మ్నారాయణ, పొట్ల నాగేశ్వర రావులు పాల్గొన్నారు. అనంతరం మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులతో ప్రతిజ్ఞ చేపించారు. కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అద్యక్షులు మహ్మద్ జావేద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, టి పి సి సి అధికార ప్రతినిది కొరివి వెంకటరత్నం,జిల్లా అనుబంధ సంఘాల అద్యక్షులు దొబ్బల సౌజన్య,సయ్యద్ గౌస్, యడ్లపల్లి సంతోష్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్**



# పవిత్ర త్రైతసిద్ధాం

## భగవద్గీత ప్రచారం

**ఖమ్మం కల్చరల్ మార్చి 23 ప్రభాతవార్త**

శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామి వారు రచించినటు వంటి 100 ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను "త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక" ఖమ్మం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం జిల్లా , ఖమ్మం మండలం లోని మామిల్లగూడెం లో ఇంటింటా పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రచారం చేయడం జరిగింది... రాబోయే యుగాది పండుగ గొప్పతనం ను శాస్త్రబద్ధం గా వివరించడం జరిగింది.. యుగాది పండుగ ఆధ్యాత్మిక రహస్యం:ఉగాది అంటే యుగానికి ఆది అని, దేవుని చేత ఆదివారం సృష్టి ఏర్పడింది కాబట్టి మొట్టమొదటి పండుగ యుగాది అని తెలిపారు., పూర్వం ఉగాది రోజు ఆరు గుణాలకు ప్రతీకగా షడ్రుచుల ప్రసాదం ను తయారుచేసి దైవం ముందర ఉంచి మాలోని గుణాల మాయను తీసివేసి మోక్షానికి దగ్గర చేయమని ప్రార్థించేవారు.. తర్వాత భక్తితో ఉగాది ప్రసాదం ను స్వీకరించేవారు. అని తెలిపారు..కార్యక్రమంలో ..త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఖమ్మం కమిటీ అధ్యక్షుడు సభ్యులు సత్యం , విజయ, సుజాత,అరుణ, మమత, ఉమేశ్ , దివ్య, అనురాధ, ఉమ, జయలక్ష్మి ్మ, శైలజ లు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## రూ. 21 లక్షల 75 వేల విలువైన చెక్కుల అందజేత

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**



వివిధ వ్యాధులతో బాధపడుతున్న లబ్ధిదారులకు రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు. మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో యువ నాయకులు తుమ్మల తనయుడు తుమ్మల యుగంధర్ తో పాటు ఖమ్మం నగర మేయర్ కునుకుల్లా నీరజ ,ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లగర్ల హనుమంతరావు చేతులు మీదుగా 21 లక్షల 75 వేల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఖమ్మం నియోజకవర్గం ,ఖమ్మం పట్టణానికి సంబంధించిన 71 మంది లబ్ధిదారులకు ఈ చెక్కులను అందించారు.మంత్రి తుమ్మల ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని కార్పొరేటర్లు, డివిజన్ ముఖ్య నాయకులు లబ్ధిదారులకు వారి ఇంటి వద్దే లబ్ధిదారులకు అందించాలని తెలిపారని వారు తెలియజేశారు.మల్లిడి వెంకటేశ్వర్లు ,రాపర్తి శరత్ ,కొప్పెర ఉపేందర్,మిక్కిలినేని నరేందర్ ,ఎండి ఖాదర్ బాబా,ఆళ్ల అంజి రెడ్డి,కమతం రామకృష్ణ ,తుపాకుల శ్రీను ,బాణాల లక్ష్మణ్,నారాల నరేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## తెలుగు యూనివర్సిటీకి పేరుమార్పు పునరాలోచన చేయాలి

### -మణుగూరు ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్‌ల అధ్యక్ష కార్యదర్శుల డిమాండ్



**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి23 :**
పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు పునరాలోచన చేయాలని మణుగూరు మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం, మణుగూరు వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డిమాండ్ చేశారు. వారు ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతీయవద్దని, తెలుగు యూనివర్సిటికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలన్నారు. శాసప సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు యునివర్సిటీ సవరణ బిల్లు ప్రవేశపెట్టి అమోదించడాన్ని ఖండిచారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు పేరు తెలుగువిశ్వవిద్యాలయానికి తొలగించవద్దన్నారు. స్వాతంత్ర్యోధ్యమంలో మహాత్మాగాంధీ వెంట నడిచిన మహానాయకులు పొట్టిశ్రీరాములు అని అన్నారు. సత్యం, అహింస, శాంతి మార్గాలను తూచాతప్పకుండా పాటించి సభర్మతి ఆశ్రమంలో గాంధీ వెంట నడిచారన్నారు. తెలుగుజాతి ఐక్యత కోసం 58రోజులు ఆమరణ నిరాహారధీక్ష చేసి అశువులుబాసిన పొట్టిశ్రీరాములు వంటి మహనీయుని పేరు మార్చే నిర్ణయం వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఆర్యవైశ్యులందరూ ఏకమై భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమని, రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయకుంటే ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కమిటీ దేశాల మేరకు ఉద్యమిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం, మణుగూరు వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సీహెచ్. రమేష్‌బాబు, బి. నర్సింహారావు, మిట్టపల్లి శ్యామ్, సీహెచ్ శేషుబాబు, ఎస్. కృష్ణమూర్తి, డి.ధర్మయ్య, డి.బ్రహ్మయ్య, సీహెచ్. ఉమ, నాగరత్న మణి, ఇందుమంతి, రామచంద్రరావు, విశ్వనాథ్‌గుప్తా, సాయి తదితరులు పాల్గొన్నారు.




## మణుగూరులో లౌకిక సందేశ్‌యాత్ర



**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి23 :**
మణుగూరు పట్టణంలో భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు వర్ధంతి సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం లౌకిక సందేశ్ యాత్ర భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవ ధీరులు, 23సంవత్సరాలకే ఉరికంభానికి గురై వీరమరణం పొందిన భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల వారసత్వాన్ని కొనసాగిస్తామన్నారు. తొలుత మణుగూరు పట్టణంతో పాటు మండలంలోని పగిడేరు, రేగులగండి గ్రామాల్లో వర్ధంతిసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు కొడిశాల రాములు, దామల్ల వెంకన్న, పిల్లల నాగమణి, కోండ్రు గౌరి, పల్లపు నాగేశ్వరరావు, లక్ష్మణరావు, సుధాకర్, రాజు, నర్సింహారావు, రాజా, భీమయ్య, బసవయ్య, వెంకట్రావు, మల్లేష్, రమేష్, నాగేశ్వరరావు, సురేష్, సోని, దేవయ్య, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక సొసైటీ రైజింగ్ కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### - మండల ఆదివాసీ సంక్షేమపరిషత్ నాయకులు



**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి23 :**
మణుగూరు మున్సిపాలిటీలోని అన్నారం ఆదివాసీ మహిళా ఇసుక సొసైటీ రైజింగ్ కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మణుగూరు మండల ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. ఆదివాసీ మహిళా ఇసుక సొసైటీ ర్యాంపు జరుగుతున్న అక్రమాలను అరికట్టాలన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని రైజింగ్ కాంట్రాక్టర్‌ను ప్రశ్నించినందుకు ఆదివాసీ యువకులను స్థానిక పోలీసు అధికారులతో బెదిరిస్తున్నారన్నారు. పీసా గ్రామసభ పెట్టకుండా ఇసుక సొసైటీవారు ఇసుక లోడింగ్ ఎలాచేస్తారని ప్రశ్నించారు. ఇటీవలే రాష్ట్రప్రభుత్వం ఇసుక సొసైటీలో రైజింగ్ కాంట్రాక్టర్ వ్యవస్థను రద్దుచేసినప్పటికీ ఇంకా ఇసుక సొసైటీలు వారిచేతుల్లోనే కొనసాగుతున్నాయని అన్నారు. అన్నారం ఇసుక ర్యాంపులో పేరుకే ఆదివాసీ మహిళా సొసైటీ సభ్యులు ఉన్నారని, పెత్తనం మొత్తం రైజింగ్ కాంట్రాక్టర్ చెలాయిస్తున్నారని ఆరోపించారు. ఈ సొసైటీపై జిల్లా కలెక్టర్, ఏడీ మైన్స్ అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి అక్రమాలకు పాల్పడుతున్న రైజింగ్ కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు సోలం హరిశంకర్, కార్యదర్శి ప్రవీణ్, గనెబోయిన రాము, గొగ్గలి కోటేష్, సోలం కుమారస్వామి, కంగాల అశోక్, గనెబోయిన కన్నయ్య, మడకం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఖబడ్దార్ కౌశిక్ రెడ్డి మాటలు అదుపులో పెట్టుకో

### - అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బీక్షమయ్య



**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 23:**
అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న క్రమంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి సీతక్క పై చేసిన వాక్యలు వెంటనే వెనక్కి తీసుకుని మంత్రి సీతక్కకి బహిరంగ క్షమాపణ చెప్పాలని అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిక్షమయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆడవాళ్ళను అడ్డు పెట్టుకొని చిల్లర రాజకీయాలు చేసి గెలిచిన నువ్వు నిత్యం జనాల్లో ఉండే సీతక్క ని విమర్శించే అర్హత నీకు ఏ మాత్రం లేదని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి నీకంటే మహామహులే సీతక్క కి ఎదురు నిలువలేక పోయారని, కొంచం ఒళ్లుని అదుపులో ఉంచుకోవడం నీకు మంచిదని ఖబడ్దార్ కౌశిక్ రెడ్డి ఇంకోసారి మంత్రి సీతక్క నీ మర్యాద లేకుండా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ సైనికులు అయిన మేము నీకు తగిన బుద్ధి చెబుతాం అని తీవ్రంగా హెచ్చరించారు.

## ఆ రెండు గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలి

### - సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి



**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి23 :**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంఎన్‌జీ ఓసీ విస్తరణ వలన రాజుపేట, విఠల్‌రావునగర్ గ్రామాల ప్రజలు పూర్తిగా నష్టపోతున్నారని, ఆ రెండు గ్రామాల ప్రజలకు సింగరేణి సంస్థ యజమాన్యం న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి అన్నారు. ఆయన ఆదివారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో జరిగిన ఆరెండు గ్రామాలప్రజల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరుఓసీ విస్తరణ వలన ఇండ్లు, భూములు సర్వం కోల్పోయే పరిస్థితి వచ్చిందని, రెండు గ్రామాల ప్రజలకు పూర్తిస్థాయిలో ప్యాకేజీ అందజేసి న్యాయం చేయాలన్నారు. ఇప్పటికే దుమ్మూధూళి వలన గ్రామాల ప్రజలు అనారోగ్యంపాలై ఆస్పత్రులలో ఉన్నారని అన్నారు. ఈ రెండు గ్రామాల ప్రజల పరిస్థితిని జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా ఉన్నతాధికారులు అర్థం చేసుకొని న్యాయం చేయాలన్నారు. తొలుత రెండు గ్రామాల ప్రజలు పెద్దఎత్తున సీపీఐ కార్యాలయానికి తరలివచ్చి తాము పడుతున్న ఇబ్బందులు, గ్రామాల పరిస్థితులను సీపీఐ నాయకుల దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మాజీ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు, కార్యవర్గ సభ్యులు జక్కుల రాజబాబు, రావుల రాములు, వెంకన్న, బాబు, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

### - మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి23:**
మత సామారస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా బాంబా కానీ మహమ్మదీయ మజీద్‌లో మణుగూరు ఏరియా సింగరేణి కార్మిక నాయకులు వూకంటి ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రవిత రంజాన్ మాసంలో ఉపవాసదీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయతకు, మత సామరస్యానికి నిదర్శనం అన్నారు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. సింగరేణి ముస్లిం ఉద్యోగులతో ప్రభాకర్‌రావుకు వారి మిత్రులకు విడదియలేని అనుబంధం ఉందన్నారు. అనంతరం ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావే, కుంట లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, అడపా అప్పారావు, వర్మ, కాపా శివాజి, దాసి వీరభద్రయ్య, ఇందూరి శంకర్, మాదాసి శ్రీనివాస్, కలగూర శంకర్, ఎస్. రామారావు, ఎస్.మోహన్‌రావు, టీఎస్ ప్రసాద్, బాలాజీ, యూటీఎఫ్ నాయకులు నాసర్ పాష, ముస్లీం సోదరులు ఎండీ హబీబ్, అమీన్, షేక్ ఖుద్దుస్, ఎండీ షాబుద్దీన్, పర్వేజ్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.



## కోల్ ట్రాన్స్‌పోర్ట్ అసోషియేషన్ అధ్యక్షులుగా ఎం.చందర్‌రావు

**మణుగూరు, ప్రభాతవార్త, 23 :**
మణుగూరు కోల్ ట్రాన్స్ పోర్ట్ వెల్ఫేర్ అసోషియేషన్ నూతన కమిటీని ఆదివారం స్థానిక కిన్నెర కల్యాణ మండపంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మునునూరి చందర్‌రావు, ఉపాధ్యక్షులుగా మాదాడి రాజేష్, సెక్రటరిగా అన్నమనేని ప్రసాద్, జాయింట్ సెక్రటరిగా దీలిప్‌కుమార్, కోవాధికారిగా కేఆర్‌కే ప్రసాద్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.



## కార్మిక సమస్యల పరిష్కారం చేయమంటే అరెస్టులా

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ**

వేంసూర్, మార్చి 23, ప్రభాతవార్త:



తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని మధ్యాహ్నం భోజన కార్మికులు ఈనెల 26వ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని సిద్ధమవుతుంటే పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయటం ఏమిటని తమ సమస్యలను పరిష్కారం చేయాలని అడిగితే అక్రమ అరెస్టుల అంటూ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన కార్మికులను అరెస్ట్ చేశారని ఇంకా సత్తుపల్లి కల్లూరు తల్లాడ పెనుబల్లి మండలంలో మధ్యాహ్న భోజన కార్మికులు ముందస్తుల పేరుతో ధర్నాకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని దండు ఆదినారాయణ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని 10,000 రూపాయలు ఇస్తానన్న వేతనం వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. దాంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం చేయాలని పిఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, మెనూచార్జి పెంచాలని, పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు దృష్టిలో పెట్టుకొని మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. గ్యాస్ ప్రభుత్వం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్కే. రంజాన్ బి, వెంకటేశ్వరావు, జయమ్మ, సాదు. సూరమ్మ, బింగి రాణి సుశీల, నాగేశ్వరరావు, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవో కావేటి రాధాకృష్ణమూర్తికి డాక్టరేట్

కల్లూరు, మార్చి 23, ప్రభాతవార్త :



మండల పరిధిలో వెన్నవల్లి గ్రామ నివాసి కావేటి రాధాకృష్ణమూర్తి అరుదైన గౌరవం డాక్టరేట్ దక్కింది. ఆదివారం పాండిచ్చేరిలో యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ ఇంటర్నేషనల్ ఫీస్ యూనివర్సిటీ నుంచి ఆదుకున్నారు. తల్లిదండ్రుల మీద ఉన్న ప్రేమతో వారి పేరున సత్య నాగ సేవా సొసైటీ ఏర్పాటు చేసి తనవంతు సహాయంగా వస్త్ర దానం అన్నదానం, ఆర్థిక సహాయం చేసుకుంటూ తనదైన విధానంలో ఎంతో కొంత సహాయం చేస్తూ ఉన్న సందర్భంలో హ్యూమన్ రైట్స్ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ చైర్పర్సన్ డాక్టర్ ఉన్నం జ్ఞాన సుందరి అతని సేవలు గుర్తించి పత్రికలలో మీడియాలలో వచ్చిన కథనాలు ద్వారా అతనికి ఏదో ఒక అచీవ్మెంట్ ఇస్తే అదే సంతోషంతో ఇంకా కొంతమంది నీ ఆదుకుంటారు అనే సదుద్దేశంతో ఆమె ప్రమోట్ చేసి గోపి కన్నన్ రిజిస్టర్, జె ప్రభువు రాజేంద్రన్, డాక్టర్ గణేషన్, డాక్టర్ బి అంబిక నగ్రిత్, ప్రొఫెసర్ దొరై, డాక్టర్ డి లక్ష్మీకాంతం, డాక్టర్ ఎం కదిలివేర్, డాక్టర్ యూవీ రత్నం. చేతుల మీదుగా ఆదివారం తమిళనాడు రాష్ట్రంలో పాండిచ్చేరిలో అందుకున్నారు. డాక్టరేట్ బిరుదు రావటం చాలా సంతోషకరమని ఈ సందర్బంగా ఎన్జీవో కావేటి రాధాకృష్ణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో మోనిక, వకల దేవీ, ఆంజనేయులు, మురళీ మోహన్, రమాదేవీ, జ్యోతి, విజయ్ కుమార్, బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో రాబోయేది బిజెపినే..

ఇల్లందు, మార్చి 23, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది బిజెపి పార్టీ అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనను జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి మధ్య పోటీ ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు బిజెపికి పట్టం కట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, ఆ దిశగా పార్టీ క్యాడర్ పనిచేయాలని సూచించారు. పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవన కొనసాగించేవారికి పోడు భూముల పట్టాలు ఇచ్చినా కానీ ఆ భూములలోకి పోనివ్వడం లేదన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ జిల్లాలో పర్యటించినప్పుడు ఆ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. రాష్ట్రంలో రైతుబంధు ఎక్కడ అమలు కావడం లేదని విమర్శించారు. సింగరేణి కి పుట్టినిల్లు అయినా ఇల్లందును కనుమరుగు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. సింగరేణి సంస్థ అవినీతిమయంగా మారిందని, ఓసీ ప్రాజెక్టుల కోసం భూములను కోల్పోయిన నిర్వాసితులకు పూర్తిగా అన్యాయం జరుగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల ఆగడాలను రాజ్యాంగబద్ధంగా అడ్డుకుంటామని, త్వరలోనే జాతీయ ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్లను ఇల్లెందుకు తీసుకువస్తామన్నారు. జిల్లాలో పోలీసుల అక్రమ కేసులు పెరిగాయని, గతంలో టిఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతున్నదని విమర్శించారు. ఎమ్మెల్యేలకు అనుకూలంగా వ్యవహరించిన అధికారులను ఎవరు కాపాడరని, కేంద్ర హోం శాఖ మంత్రి, ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్ల దృష్టికి తీసుకెళ్లి వారిపై చర్యలు తీసుకునేలా చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో సరైన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం శూన్యమని ఆరోపించారు. హైదరాబాదు నుండి కొత్తగూడెం వరకు జాతీయ రహదారి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన భూసేకరణ జరగలేదన్నారు. మిగతా ప్రాంతాల్లో పనులు కొనసాగుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పనులు చేసేందుకు సిద్ధంగా లేదన్నారు. జిల్లాలో పార్టీ పటిష్టానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు కొల్లి సంజీవరెడ్డి, విమల్ కుమార్ జైన్, దోమల మహేష్, రేవళ్ల సందీప్, రాహుల్, నరసింహారెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## గంగారం నుండి ద్వారకాతిరుమల పాదయాత్ర

సత్తుపల్లి మార్చి 23 ప్రభాతవార్త :

సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన డాక్టర్ మట్ట రాగమయి దయానంద భారీ మెజార్టీతో విజయం సాధిస్తే ద్వారకాతిరుమల పాదయాత్ర ద్వారా వచ్చిమొక్కు చెల్లించుకుంటామని సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మొక్కు కొన్నారు. గంగారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి( చిట్టి నాయన ) ఆయన తనయుడు వ్యాపారవేత్త మండల కాంగ్రెస్ యువ నాయకుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు ) లా ఆశీస్సులతో ఆదివారం గ్రామానికి చెందిన కోలగట్ల చెన్నారావు ఆధ్వర్యంలో దాదాపు పాతికమంది కాంగ్రెస్ కార్యకర్తలు ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామి సన్నిధికి మొక్కు చెల్లించుకోవటాని పాదయాత్రగా ఆదివారం సాయంత్రం బయలుదేరి వెళ్లారు. సోమవారం ద్వారకా తిరుమల వెంకటేశ్వర స్వామి సన్నిధికి చేరుకొని మొక్కు చెల్లించుకొనున్నట్లు వారు తెలిపారు. పాదయాత్రకు బయల్దేరి వెళ్లిన వారికి గంగారం కాంగ్రెస్ గ్రామ కమిటీ అభినందనలు తెలిపింది.






**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## తెలంగాణలో టీడీపీకి పని చేసే హక్కు ఉందని ముద్రగడ వంశీ వ్యాఖ్య

ఇల్లందు టౌన్, మార్చి 23, ప్రభాతవార్త:



తెలంగాణలో చంద్రబాబు నాయుడు పై కేసీఆర్ తరచుగా విమర్శలు చేయడం సర్వసాధారణమైందని టీడీపీ నేత ముద్రగడ వంశీ విమర్శించారు. తెలంగాణ ఉద్యమం పేరుతో 10 ఏళ్ల పాలించిన కేసీఆర్ ఇప్పుడు మళ్లీ తెలంగాణ ఉద్యమం చేయాలని చెప్పడం తన మనుగడ కోసమని అన్నారు. ఐదేళ్ల జగన్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ మౌనంగా ఉండి ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో జన్మించిన తెలుగుదేశం పార్టీకి ఇక్కడ పని చేసే హక్కు ఉందని ముద్రగడ స్పష్టం చేశారు. ఫామ్ హౌస్ లో ఉండి చంద్రబాబు నాయుడు పై విమర్శలు చేయడం అనుచితం అని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో పార్టీలు ఏ రాష్ట్రంలో అయినా పని చేసే హక్కు ఉందని గుర్తు చేశారు. టీఆర్ఎస్ నేతలు తమ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు చందావత్ రమేష్, సీనియర్ నాయకులు నరసన్న, శ్రీ వెద్, నవీన్, హరీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికులకు పెండింగ్ వేతనాలను చెల్లించాలి

ఇల్లెందు అర్బన్, మార్చి 23. ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు) జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి డిమాండ్ చేశారు. ఆదివారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు మేము అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని, కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని వేతనాలు పెంచుతామని హామీలు ఇచ్చి నేడు నెలకు ఇచ్చేటువంటి కనీసం 9500రూపాయలు కూడా మూడు నెలల నుంచి ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం కార్మికుల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కార్మికులకు పని వేళలను మార్చాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు తొగర సామెల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఎండి. రాసుద్దిన్, డి. ప్రసాద్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు, నాయకులు రామళ్ల మోహన్ రావు, రామిశెట్టి నరసింహారావు, ఎలక రాధాకృష్ణ, చింతల భాగ్యమ్మ, తాండ్ర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవర్‌గ్రీన్ ఆహారంగా తునికి పళ్ళు

**స్వచ్ఛం.. సహజం**

**పోషకాలు మెండు.!!**

**దమ్మపేట, మార్చి 23 ప్రభాతవార్త:**
ఈ చిత్రంలో కనిపించే పళ్ళను తునికిపళ్ళు అంటారు. ఈ స్వచ్ఛంగా, సహజంగా ఉండే ఈ పళ్ళల్లో పోషకాలు మెండుగా ఉంటాయి. బీడీల తయారీకి వీటి ఆకులనే వాడతారు. గుత్తులుగా కాసే ఈ పళ్ళు తీయగా, రుచిగా ఉంటాయి. గట్టిగా, గుండ్రంగా ఉండే ఈ పళ్ళు పైన నక్షత్రం ఆకారంలో మొటిక ఉంటుంది. దాన్ని తీసి చుట్టూ ఉండే తియ్యని గుజ్జును తింటారు. ప్రతీ పండులో మూడు, నాలుగు పెద్ద గింజలు ఉంటాయి. ఇక ఈ పండ్ల విషయానికి వస్తే...

ప్రస్తుత పరిస్థితుల్లో మనం ఏ ఆహారం తీసుకున్నా శరీరానికి అవసరమయ్యే పోషకాలు కంటే రసాయనాలే ఎక్కువగా ఉంటున్నాయి. చీడపీడల నుండి కాపాడుకోవడంతో పాటు అధిక దిగుబడి కోసం కూరగాయలు, పండ్లు తదితర పంటలను ఎరువులు, పురుగు మందులను ఎక్కువ మోతాదులో వాడి పండిస్తున్నారు. గత్యంతరం లేక వీటినే మనం వినియోగిస్తూఉంటాము. కాని మనకు దొరికే కొన్ని అటవీఫలాలు మాత్రం స్వచ్ఛంగా లభిస్తుంటాయి. వీటిలో అత్యంత పోషక విలువలు కలిగిన అప్పటికప్పుడు తినదగిన తునికి పండ్లు హిందీలో టెండూ ఫ్రూట్‌గా పిలవబడే ఇవి ప్రస్తుతం మన ప్రాంతంలో భారీగానే లభిస్తున్నాయి. ఇవి మార్చ్, ఏప్రిల్ నెలల్లో విరివిగా అడవులలో మాత్రమే దొరుకుతాయి. తినటానికి తీయగా ఉండే ఇవి





ఎవర్‌గ్రీన్ అటవీ ఆహారంగా ఈ పండ్లకు పేరుంది.

**మెండుగా పోషకాలు:**
వేసవిలో మాత్రమే అరుదుగా దొరికే ఈ పళ్ళలో మన శరీరానికి ఉపయోగ పడే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఈ పండ్లలో విటమిన్ ఎ,సి.ఇలు సమృద్ధిగా ఉంటాయి. రోగ నిరోధక శక్తి పెంచుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేందుకు, ముడతలు రాకుండా ఉండేందుకు తోడ్పడుతుంది. కంటిచూపు మెరుగు పడుతుంది. అంతే కాకుండా తునికి పళ్ళు డయాబెటీస్ ఉన్న వారికి గొప్పవరమనే చెప్పవచ్చు. ఇవి రక్తంలో చెక్కెర శాతాన్ని కంట్రోల్ చేస్తాయి. కాబట్టి డయాబెటీస్ ఉన్న వారు తింటే మంచిది. పొటాషియం సమృద్ధిగా, సోడియం తక్కువగా ఉంటుంది కనుక ఇవి తినడం వలన బిపిని నియంత్రించవచ్చు. ఫైబర్ అధికంగా ఉండటంతో జీర్ణక్రియను మెరుగు పరచడంతో జీర్ణవ్యవస్థ ఆరోగ్యకరంగా ఉంటుంది. దీంతో సుఖవిరోచనం అయ్యేలా చేస్తుంది. యాంటీ యాక్సిడెంట్లు అధికంగా ఉండటంతో రోగ నిరోధక శక్తి పెంచుతుంది. కొంతమందికి వయసుకి మించి కనబడతారు ఇవి తినడం వలన ఆ పరిస్థితిని మెరుగువరుస్తుంది. కిడ్నీలో రాళ్ళు తొలగించడానికి ఉపయోగపడుతుంది.

**కాన్సర్ నిరోధక లక్షణాలు:**
ఈ రుచికరమైన ఈ చిన్న పండు యాంటీఆక్సిడెట్‌లతో నిండి ఉండటంతో యాంటీ క్యాన్సర్ ఏజెంట్‌లు పుష్కలంగా ఉన్నాయి. ఫ్రీ రాడికల్స్‌తో పొరాడే శరీరం యొక్క సామర్ధ్యాన్ని పెంపొందించి ఫ్రి రాడికల్స్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇవి లేకపోతే కణాలను దెబ్బతీస్తాయి అదే విధంగా క్యాన్సర్‌ను ప్రేరేపిస్తాయి. విటమిన్ ఎ అలాగే షిబుయోల్, బెటులినిక్ యాసిడ్ ఉనికిని ఈ పండు యొక్క క్యాన్సర్ పోరాట లక్షణాలను సునంపన్నం చేస్తుంది. ఇలా ఎన్నో పోషక విలువలు కలిగిన ఈ తునికి పండు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అటవీ ప్రాంతంలో దొరుకుతాయి. గిరిజనులు అడవిలో సేకరించి పట్టణాలకు వచ్చినప్పుడు అమ్ముతూ ఉంటారు. ఈ ఎవర్‌గ్రీన్ తునికిపండ్లును దొరికితే మీరు తినండిమరి.

## భగత్‌సింగ్ వర్ధంతికి కాగడాలతో నివాళి

**- 8 కి.మీ.సోషల్ వెల్ఫేర్ విద్యార్ధుల ర్యాలి**

**- ప్రమాదాలు సంభవిస్తే బాధ్యులు ఎవరు..?**

**దమ్మపేట రూరల్, మార్చి23, ప్రభాతవార్త :**




భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా స్థానికంగా ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్ధులు ఆదివారం రాత్రి సమయంలో (షుమారుగా 7 గంటల సమయంలో) పట్టణ రహదారి పై కాగడాలతో ర్యాలీ చేస్తూ నివాళులర్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయుల సమక్షంలో ఓ ట్రాక్టర్ పై భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ వేషాధారణతో ఉరి కొయ్యల దగ్గర విద్యార్ధులు నిలిచున్న విధానం పలువురిని ఆకర్షితులను చేసింది. దేశభక్తి చాటుకునే విధంగా దేశ నాయకుల త్యాగాలను నెమరు వేసుకోవడానికి విద్యార్ధులు చేసిన ర్యాలీ అభినందనీయం అంటూ పలువురు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూనే మరొక విధంగా విమర్శలు కూడా చేస్తున్నారు.



**ప్రమాదాలు జరిగితే ....?**

**8 కి.మీ. ల దూరం చీకటిలో నడిపించడం**

**అవసరమా...? :...........**

మండలపల్లి శివారులో ఉన్న సాంఘీక గురుకుల పాఠశాల నుండి దమ్మపేట ప్రధాన రహదారి చివరి వరకు దాదాపుగా 4 నుండి 5 కి.మీ దూరం ఒక వైపు ఉంటుంది. మరలా తిరిగి ర్యాలీ చేసుకుంటూ అంతేదూరం విద్యార్ధులు కాగడాలతో ర్యాలీ చేశారు. చీకటిలో ఇటువంటి కార్యక్రమం చేయడం అవసరమా... ? అంటూ పలువురు గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఒక వేళ జరగరానిది ఏదైనా ప్రమాదం విద్యార్ధులకు సంభవిస్తే, లేదా ఎవరైనా విద్యార్ధి చీకటిలో తప్పి పోయినా, లేదా పరారైనా సమాధానం చెప్పేదెవరంటూ కొందరు విద్యార్ధి సంఘ నాయకులు ప్రశ్నిస్తున్నారు. చిన్న పిల్లలను దాదాపుగా 8 కి.మీ ల దూరం కనీసం త్రాగునీరు కూడా ఇవ్వకుండా వేసవిలో నడిపించి ర్యాలీ చేయించడం అంతగా అవసరమా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

## శ్రీరామనవమి గోడపత్రిక పోస్టర్ ఆవిష్కరణ

**కారేపల్లి మార్చి 23 ప్రభాతవార్త :**
సింగరేణి మండలం కొత్తూరు తండా గ్రామంలో గల రామచంద్ర దేవాలయం నందు నిర్వహించు శ్రీరామనవమి వేడుకలకు సంబంధించి గోడ పత్రికను ఆదివారం ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి వేణుగోపాలాచార్యులు నిర్వాహక కమిటీ సభ్యులు గ్రామస్థులు ఆవిష్కరించారు. ఏప్రిల్ ఆరవ తేదీన మధ్యాహ్నం 12 గంటల ఐదు నిమిషాలకు సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేడుకలు తిలకించటానికి భక్తులందరూ కుటుంబ సమేతంగా



సాంప్రదాయ దుస్తులను ధరించి కళ్యాణానికి హాజరుకావాలని తీర్థ ప్రసాదాలు తీసుకొని వెళ్లాలని కోరారు. అదేవిధంగా ఆరవ తేదీ ఉదయం 9 గంటలకు భోగి బండారు కార్యక్రమం ఉంటుందన్నారు.




## ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టులు

**- ఖండించిన సిఐటియు నాయకులు**



**దమ్మపేట, మార్చి 23 ప్రభాతవార్త:**
ఆశా కార్యకర్తల సమస్యలపై హైదరాబాద్‌లో తలపెట్టిన ధర్నాకు వెళ్ళకుండా ఆదివారం అక్రమంగా అరెస్టులు చేయడాన్ని సిఐటియు నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఆశాల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి దశలవారీగా నిరసన తెలిపినా పరిష్కారం కొరకు ఎటువంటి చొరవ చూపలేదన్నారు. ఎన్నికల హామీ మేరకు రూ.18వేల ఇస్తామని, చట్టబద్ధ సౌకర్యాలు, ఇన్సూరెన్స్‌లు కల్పిస్తామని వాగ్దానం చేసి ఇప్పుడు పటి ంచుకోవడం లేదన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో పరిష్కారం అవుతాయని ఆశగా చూసిన ఆశాలకు బడ్జెట్‌లో వారి ఊసే ఎత్తక పోవడంతో నిరాశే ఎదురైందన్నారు. ఆశా కార్యకర్తల ఇంటికి వెళ్ళి ఉన్నఫలంగా అరెస్టు చేయడం దుర్మార్గమని ఈ చర్యలను ప్రజాతంత్ర్య వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా అరెస్టు అయిన ఆశాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## భగత్‌సింగ్‌కు ఘన నివాళి

**దమ్మపేట, మార్చి 23 ప్రభాతవార్త:**
మండల కేంద్రం దమ్మపేట సిపిఐ కార్యాలయంలో భగత్‌సింగ్ 94వ వర్ధంతిని నిర్వహించి భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిల్ సభ్యులు తంగెళ్ళమూడి శివకృష్ణ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో యువ విప్లవకారుడు సర్దార్ భగత్‌సింగ్ వీరోచిత పోరాటాలు నిర్వహించారన్నారు. భగత్‌సింగ్ పేరువింటే బ్రిటీష్ పాలకుల గుండెల్లో దడపుట్టేదన్నారు. ఆంగ్లేయ ప్రభుత్వానికి సింహస్వప్నంగా చారిత్రాత్మక పోరాటాలు, ఉద్యమాలు సాగించారన్నారు. ఈక్రమంలో బ్రిటీష్ ప్రభుత్వం 1931 మార్చి 23న భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను ఉరిశిక్షవిధించిందన్నారు. ఈ విప్లవ వీరుల మరణం దేశ యువతరానికి ఎంతో స్పూర్తి దాయకమైనదని, భారత ప్రజల హృదయాలలో నేటికి భగత్‌సింగ్ నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ మణికంఠ, బెజవాడ రాము, రాపోలు శ్రీమన్నారాయణ, ఎఐవైఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓరుగంటి కుటుంబాన్ని పరామర్శించిన సండ్ర

పెనుబల్లి, మార్చి 23, ప్రభాతవార్త:



మండల పరిధిలోని టేకులపల్లికి చెందిన ఓరుగంటి శ్రీనివాసరావు కుటుంబాన్ని సండ్ర వెంకట వీరయ్య ఆదివారం పరామర్శించారు. ఇటీవల ఓరుగంటి శ్రీనివాసరావు మాతృమూర్తి సావిత్రమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. మృతిచెందిన సావిత్రమ్మ కుటుంబ సభ్యులను, ఓరుగంటి శ్రీనివాసరావును సండ్ర పరామర్శించి, సావిత్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. సావిత్రమ్మ మృతిపట్ల శ్రీను కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సండ్ర వెంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, మాజీ జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, మండల నాయకులు కొప్పుల గోవిందరావు, వంగా గిరిజాపతిరావు, కోట ప్రభాకర్, కోట ప్రసాద్, చావల వెంకటేశ్వరరావు, గడ్డం ప్రభాకర్, చావల కొల్లిబాబు, చావల చిన్ని, కోలేటి ముత్తయ్య, చెక్కిలాల వంశీ, కొల్లిపాక శ్రీను, చావల గణేష్, మరకాల చంటి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పెద్దమ్మతల్లి తిరునాళ్ళు

పెనుబల్లి, మార్చి 23, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నాయకులగూడెం, టేకులపల్లి గ్రామాల్లో గత మూడు రోజులుగా జరుగుతున్న పెద్దమ్మ తల్లి తిరునాళ్ళ ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని దేవాలయాల వద్ద ఉదయం నుండే భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని, తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ విజయ్‌కుమార్ దర్శించుకున్నారు. వారికి ఆయా గ్రామాల్లోని ఉత్సవాల నిర్వాహకులు, గ్రామప్రజలు స్వాగతం పలికి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులగూడెంలో దయానంద్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామాలలో వేలాదిమందికి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, దొంతు మాధవరావు, షేక్ కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి మార్చి 23 ప్రభాతవార్త :



సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్, రాజీవ్ నగర్ మజీద్ లలోముస్లింలకు రంజాన్ మాసం ఉపవాసం దీక్ష సందర్భంగా దువ్వ అనంతరం రోజాలో ఉన్న ముస్లింలకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని రంజాన్ మాసం శుభాకాంక్షలు లను సండ్ర వెంకట వీరయ్య ముస్లిం సోదరులకు తెలిపారు. కార్యక్రమంలో సదర్ ముజ్జు రహమాన్, చాంద్ పాషా, ఫయాజ్, జిన్నీ, మైబు, ఉమర్ అలీ, బీఆర్ఎస్ నాయకులు కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, నడ్డి ఆనందరావు, నరుకుళ్ల శ్రీను, అద్దంకి అనిల్, పర్వతనేని వేణు, మాధురి మధు, మేకల నర్సింహారావు, గండ్ర రఘు, అయూబ్ పాషా, తడికమళ్ల ప్రకాశరావు, ఖలీల్, కోట ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తిని కొనసాగిద్దాం

### - డాక్టర్ మట్టా, సిపిఐ దండు

సత్తుపల్లి మార్చి 23 ప్రభాతవార్త :



దేశం కోసం దేశ స్వతంత్రం కోసం చిన్నతనంలోనే ఉరితాడును ముద్దాడిన విప్లవ యోధుడు యువకిశోరం భగత్ సింగ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని ఆయన చూపిన మార్గం ప్రపంచానికి ఆదర్శంగా ఉందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు. భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో సత్తుపల్లిలో భగత్ సింగ్ విగ్రహ దగ్గర భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 200 సంవత్సరాలు దేశాన్ని పరిపాలించిన బ్రిటిష్ వాళ్ళను వెలగొట్టి దేశానికి స్వతంత్రం కోసం తన ప్రాణాలను తృణపాయంగా అర్పించిన విప్లవ యోధుడని నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య రక్షణ కోసం రాజ్యాంగ రక్షణ కోసం మరో స్వతంత్ర ఉద్యమానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దో మా ఆనందబాబు కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగల నరసింహారావుబీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ సిపిఐ టౌన్ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ సిపిఐ మండల కార్యదర్శి తడికమల యోబు మహిళా సమైక్య డివిజన్ కార్యదర్శి ఎస్కె రంజాన్ బి యువజన సమైక్య కన్వీనర్ ఎస్ కే హమీద్ కో కన్వీనర్ బి అజయ్ నరేందర్ రెడ్డి రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు విరివాడ నాగభూషణం ఎస్కె మైబు కూలిట్ వెంకటేశ్వర ఖమ్మంపాడు సత్యనారాయణ యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల ముందస్తు అరెస్టు

### - అరెస్టు ఖండించిన ఏఐటియుసి నేత రామకృష్ణ

సత్తుపల్లి మార్చి 23 ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో ఉన్న మధ్యాహ్నం భోజన కార్మికులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖవారితో ముందస్తుగా ఆదివారం అరెస్టులు చేయించడానికి మధ్యాహ్నం భోజనం వర్కర్స్ రాష్ట్ర కమిటీ సభ్యుడు నిమ్మటూరి రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఇప్పటికే గత 14 నెలలుగా కోడిగుడ్ల బిల్లు పెండింగ్లో ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 9 10 తరగతిల మెనూ చార్జీలు పెండింగ్లో ఉన్నాయని 2023 సంవత్సరంలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అల్పాహారం బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వీటిని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన తర్వాత మధ్యాహ్నం భోజన కార్మికులకు పదివేల వేతనం పెంచుతామన్న హామీని అమలు చేయాలని రాగిజావ పిల్లలకు తయారుచేసి పెట్టినందుకు పిల్లవాడికి ఒక్క ఒక్కంటికి గ్యాస్ బిల్లు రెండు రూపాయల కాడికి ఇవ్వాలని అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి వారు 12 నెలల కాలానికి వేతనం ఇవ్వాలని ఈఎస్ఐ,పిఎఫ్, సౌకర్యం కల్పించాలని వంట చేసే సందర్భాల్లో ప్రమాదం జరిగినప్పుడు ప్రమాద బీమా వర్తించాలని రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రతి స్కూలుకి వంట పాత్రలు గ్యాస్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి సత్తుపల్లి మండల అధ్యక్షులు తెలగారపు రామారావు మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకురాలు కొత్తపల్లి జరీనా ధరావత్ శ్రీలక్ష్మి తెలగారపు కనకదుర్గ నిమ్మటూరి కృష్ణవేణి గుంటూరు విజయలక్ష్మి కృష్ణమ్మ కంటెపూడిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






## క్షయ వ్యాధి నిర్మూలన సామాజిక బాధ్యత

కల్లూరు, మార్చి 23, ప్రభాతవార్త :



క్షయ వ్యాధి నిర్మూలన సామాజిక బాధ్యత అని కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నవ్యకాంత్ అన్నారు. మార్చి 24 ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి భాయి మరియు జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వి సుబ్బారావు ఆదేశాల మేరకు కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నవ్యకాంత్ ఆధ్వర్యంలో పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ..విద్యార్థులకు క్షయ వ్యాధి నిర్మూలన సామాజిక బాధ్యత" అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించి, ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేసి, అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ నవ్యకాంత్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు , ఆకలి మందగించడం, బరువు తగ్గడం, సాయంత్రం జ్వరం రావడం, చెమటలు పట్టడం వంటి లక్షణాలు క్షయ వ్యాధి లక్షణాలు అని, ఈ లక్షణాలు ఉన్న వారు వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు తెమడ పరీక్ష చేయించుకోవాలని, క్షయ అంటువ్యాధి కనుక ఇతరులకు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకొని మందులు క్రమం తప్పకుండా వాడినట్లయితే క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని, క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి క్షయ వ్యాధి నిర్మూలనకు కృషిచేయాలన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులచే క్షయ నిర్మలనకు తమవంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టీబి నోడల్ ఆఫీసర్ జి రామారావు , సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ వై సురేష్, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సుదర్శన్ రావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, పద్మ, సుశీల, ఆశ కార్యకర్తలు ప్రభావతి, కామేశ్వరి, వెంకట నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి సైకిల్ బహుకరణ



కల్లూరు, మార్చి 23, ప్రభాతవార్త:

కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నఉయ్యాల వెంకటేష్ తల్లి మరియమ్మ వారి యొక్క దయనీయ పరిస్థితిని చూసి పాఠశాల ఉపాధ్యాయులు ఎన్నారై ఫౌండేషన్ కార్యదర్శి బండి నాగేశ్వరరావును సంప్రదించగా వారి యొక్క సహకారముతో మిత్ర ఫౌండేషన్ తుమ్మల యుగంధర్ చే నిరుపేద విద్యార్థికి సైకిల్ ను బహుకరించారు. ఈ కార్యక్రమం నందు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని మంచి ప్రవర్తనతో చదువుకుని ముందుకు సాగాలని ఆశీర్వదించారు. సైకిల్ ను అందించిన తుమ్మల యుగంధర్ కి విద్యార్థి తల్లితో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ కూడాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్‌జిఆర్ సామాజిక సేవలు అభినందనీయం

## -ప్రముఖ వైద్యులు ఏటుకూరి రామారావు



*నేలకొండపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:* నూతక్కి గంగాధర్‌రావు (ఎన్‌జిఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కోదాడకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం ముందు స్వర్గీయ నూతక్కి వెంకటరత్నం, రాజ్యలక్ష్మీ కుటుంబ సభ్యుల సహకారంతో ఎన్‌జిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధి డాక్టర్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. ఈ చలివేంద్రంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉన్నం వెంకయ్య, ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, కార్యదర్శి కొప్పుల వెంకట రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకటరామారావు, ప్రధాన కార్యదర్శి గెల్లా వెంకట రమణగుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, ఎన్‌జిఆర్ ఫౌండేషన్ సభ్యులు షేక్.జమాల్‌పాషా, కట్టెకోల వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, గ్రామ పెద్దలు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, వల్లంచెట్ల భాస్కరరావు, ఈగ అనీల్‌కుమార్, షేక్.అబ్దుల్, మంకెనపల్లి నర్సింహారావు, బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, కొంగర ప్రభావతి, కోడూరి వెంకటాచారీ, ఏలూరి కోదండ రామారావు, కొడాలి భాస్కరరావు, సామాల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయ సాధనకు పునరుంకితమవుదాం



*ఖమ్మం రూరల్ ప్రభాత వార్త:* నూనుగు మీసాల ప్రాయంలోనే దేశం కోసం ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ ఆశయ సాధన కోసం యువత పునరా అంకితం అవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో అక్కడి సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ అఖిలభారత యువజన సమైక్య నిర్వహించిన కాగడాల ప్రదర్శన చైతన్యాన్ని నింపింది. భగత్ సింగ్, రాజ్గురు, సుక్కు దేవ్ 94వ వర్ధంతిని పురస్కరించుకొని, ఏర్పాటుచేసిన చిత్రపటానికి ఆయన పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి ప్రసంగించారు... పార్లమెంటులో బాంబు వేసి మిలిటెంట్ ఉద్యమం చేసి దేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చారన్నారు. ఈ క్రమంలో బ్రిటీషర్లు జైల్లో పెట్టి ఉరి వేసే క్రమంలో క్షమాభిక్ష పెడతామన్నప్పటికీ భగత్ సింగ్ ఒప్పుకోలేదన్నారు. తన దేశ స్వాతంత్రం కోసం తను అర్పించే ప్రాణాలు రేపటి నా దేశ భవిష్యత్తుకు యువతలో పోరాట స్ఫూర్తిని నింపేందుకు దోహదపడుతుందని ఆనందంగా ఉరికొయ్యని ముద్దాడారన్నారు. అటువంటి గొప్ప పోరాట యోధుడి పూర్తిగా నేటి యువతరం యువత సమస్యలపై పోరాటాలు చేయాల్సిన తరుణం ఆసన్నమైంది అన్నారు. అనంతరం వరంగల్ క్రాస్ రోడ్ సిపిఐ కార్యాలయం నుంచి శ్రీరామ్ నగర్ కాలనీ మీదుగా.. షాబాద్ నగర్ , మారుతీ నగర్, వెంకట సాయి సుధా నగర్లో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఇందులో భాగంగా యువత ఇంక్విలాల్ జిందాబాద్ నినాదాలతో పురవీధులను హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దండి రంగారావు, వెంపటి సురేందర్, వెన్నం భాస్కర్, వెంపటి రాము, బియ్యాల రాజు, కోటా శ్రీనివాసరెడ్డి, పొన్నెకంటి రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, అధ్యక్షుడు ఉసికల రవి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఘనపరపు ఉపేందర్, యువజన సంఘం సభ్యులు మిరియాల నరుణ్ తేజ్, బుద్ధి రాధాకృష్ణ , అక్కినపల్లి దేవయ్య, రెబ్బగొండ్ల గోపి, మేళ్లచెరువు నరేష్ , సన్నీ, చింతల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలి



*ఖమ్మం రూరల్ ప్రభాత వార్త:* భగత్ సింగ్ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ 93వ వర్ధంతి సందర్భంగా మండలంలోని తెల్దారు పల్లి, ఏదులాపురం, కామంచికల్లు, కాచిరాజు గూడెం గ్రామాల్లో ఆదివారం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బషీరుద్దీన్ మాట్లాడారు. చిన్న వయసులోనే దేశం కోసం బ్రిటిష్ మూకలను ఎదిరించి ఉరికంబాన్ని ముద్దుడిన వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సూక్ దేవ్ అన్నారు. స్వతంత్రం వచ్చి 77 ఏళ్ల అవుతున్న ప్రజల మధ్యలో ఐక్యత లేకుండా అగాధలు సృష్టిస్తూ తమ పబ్బం గడుపుకునేందుకు మతోన్మాద శక్తులు నిత్యం మతకల్లోహాలు సృష్టిస్తున్నాయని విమర్శించారు. యువతీ, యువకులు మతోన్మాద శక్తులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ ఖమ్మం రూరల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జక్కంపూడి కృష్ణ, పొన్నం మురళి, సీపీఎం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి, నండ్ర ప్రసాద్, ప్రతాప్రేని వెంకటేశ్వర్లు, పి. మోహన్ రావు, మడిపల్లి వెంకన్న, ఐద్వా మండల కార్యదర్శి పెండ్యాల సుమతి, డివైఎఫ్ఐ నాయకులు వట్టికోట నరేష్, రాజశేఖర్, మధు, నరేష్ రెడ్డి, చాంద్ పాషా, భాస్కర్ రావు, అరవింద్, నగేష్, రమేష్, పట్టాభి, శ్రీను, వెంకట్రావు, శ్రీకాంత్, సైదులు, వీరబాబు, రామకృష్ణ, నాగేశ్వరరావు, పాపయ్య చారి, తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా బలగాలపై మావోయిస్టుల మెరుపుదాడి

### -నలుగురు జవాన్లకు తీవ్రగాయాలు

*చర్ల, ప్రభాతవార్త :* ఛత్తీస్‌ఘడ్‌రాష్ట్రం బీజాపూర్ జిల్లా భూపాలపట్నం జాతీయ ప్రధాన రహదారిపై గొర్లనల్ల గ్రామ సమీపంలో భద్రతా బలగాల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు మందుపాతర పేల్చారు. భద్రతా బలగాల రాకపై నిఘా పెట్టిన నక్సల్స్ ప్రధాన రహదారిపై ముందస్తుగానే మందుపాతరను అమర్చి ఆదివారం మధ్యాహ్నం ఈ దాడి ఘటనకు పాల్పడ్డారు. ఆ మందు పాతర పేల్చిన అనంతరం భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు. ఇరువురి మధ్య కొద్దిసేపు కాల్పులు జరిగాయి. అనంతరం ఆ ప్రాంతం నుంచి మావోయిస్టులు వెను తిరిగారు. దాడి ఘటన తెలుసుకున్న బస్తర్ ఐజీ పీ.సుందర్‌రాజ్, బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్, అదనపు బలగాలను ఘటన స్థలానికి పంపించారు. అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గాయపడిన జవాన్‌లను జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## రాంరెడ్డికి మంత్రి పొంగులేటి పరామర్శ



*కూసుమంచి, మార్చి 23 (ప్రభాతవార్త) :* కూసుమంచి మండల పరిధి పాలేరు గ్రామంలో యడవల్లి రామిరెడ్డి మాతృమూర్తి శనివారం మృతిచెందటంతో సోమవారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భద్రమ్మ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ యరబోలు సూర్య నారాయణ రెడ్డి, కూసుమంచి మండల నాయకులు, పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## వాసవి క్లబ్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అడ్వయిజరీ బోర్డు చైర్మన్‌గా రేగూరి ఎన్నిక



*నేలకొండపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:* వాసవి క్లబ్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అడ్వయిజరీ బోర్డు చైర్మన్‌గా రేగూరి హనుమంతరావు నియామకమైనారు. ఆదివారం ఖమ్మం లోని శ్రీకన్యకాపరమేశ్వరి దేవాలయం నందు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సమావేశం ఆసంస్థ ప్రతినిధి కడవెండి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నేలకొండపల్లి గ్రామంకు చెందిన వివిన్ గోల్డెన్ స్టార్ కేసిజిఎఫ్ శ్రేయోభిలాషి, వాసవి ప్రధాత రేగూరి హనుమంతరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమావేశం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వివిన్ సౌభాగ్య సేవా సంకల్ప సిద్ధ వెంకట సూర్యప్రకాషరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ దోసపాటి వెంకటేశ్వరరావు, పోలిశెట్టి శివకుమార్, యర్రం సుజాత, గుమ్మడవెల్లి శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. అలాగే, మరొక వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆఫీసర్ చిదిరాల లింగయ్య ఫోన్ ద్వారా రేగూరి హనుమంతరావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అడ్వయిజరీ బోర్డు చైర్మన్ రేగూరి హనుమంతరావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాను వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్‌లో ముందంజలో ఉంచుతానని ఆయన చెప్పారు. జిల్లాలో ఉన్నటువంటి వాసవి క్లబ్స్ అందరు ఆఫీసర్‌లను, లీడర్స్‌ను ఒకే తాటి పైకి తెచ్చి సోదర భావంతో అందరినీ కలుపుకుని పోయి సేవా కార్యక్రమాలను చేపడతామని ఆయన చెప్పారు. తన ఎన్నికకు సహకరించిన వారందిరకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మహాసభల వాల్‌పోస్టర్‌లు ఆవిష్కరణ

*నేలకొండపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:*



ఈ నెల 25వ తేదీన మహబూబ్‌నగర్ నందు జరుగనున్న టియుసి అనుబంధ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహసభలను జయప్రదం చేయాలని ఆసంఘం నేలకొండపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కే.యాకూబ్‌హుస్సేన్, పేరుమల పిచ్చయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి నందు టియుసి అనుబంధ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహసభల వాల్‌పోస్టర్‌లను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పెదపాక వెంకన్న, నవిలే శ్రీనివాసులు, రాజపుత్ర జనార్ధన్‌సింగ్, దాసరి వీరబాబు, సట్టు శ్రీను, వెంకటేష్, రవి, ఎస్‌కే.అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మళ్ళీ 'రెవెన్యూ' సందడే... సందడి

## -విఆర్‌వో స్థానంలో జిపివోల నియామకం-ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
## -పూర్వ విఆర్‌వోలు, విఆర్ఏలకు అవకాశం -హర్షం వ్యక్తం చేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

*నేలకొండపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:*

గ్రామాలలో రెవెన్యూ అధికారుల పాలన మళ్ళీ అందుబాటులోకి రానున్నది. ఆశాఖలో గతంలో క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరించిన విఆర్‌వో, విఆర్ఏల వ్యవస్థను గత బిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. తాము అధికారం లోకి వస్తే తిరిగి పునరుద్ధరిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన తర్వాత ఆదిశగా చర్యలు చేపట్టింది. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఓ అధికారి అందుబాటులో ఉండేలా రాష్ట్ర వ్యాప్తంగా 10,954 గ్రామస్థాయి అధికారి పోస్టులను ప్రభుత్వం మంజూర్ చేసింది. వాటికి అనుమతినిస్తూ ఆర్థికశాఖ కూడా జివో నెంబర్ 41 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, విఆర్‌వో పేరును గ్రామ పాలన అధికారి (జిపివో)గా మార్పు చేసింది. గత ప్రభుత్వం ఇతర శాఖలలో సర్దుబాటు చేసిన విఆర్‌వో, విఆర్ఏలను వారి ఆప్షన్ ద్వారా తిరిగి రెవెన్యూ శాఖకు తీసుకురావాలని నిర్ణయించింది.

ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 3,750మంది విఆర్‌వోలు, 2,500 మంది విఆర్ఏలు అంటే దాదాపు 6,250 మంది తమ మాతృసంస్థకు తిరిగి వచ్చే అవకాశం ఉంది. రెవెన్యూశాఖకు సంభందించి క్షేత్రస్థాయిలో విఆర్‌వో, విఆర్ఏ వ్యవస్థ గతంలో ఎంతో కీలకంగా వ్యవహరించేది. కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాల జారీకి సంభందించిన ధరఖాస్తుల పరిశీలన, విచారణతో పాటు భూవ్యవహారాలను అన్నింటిని విఆర్‌వోలు పర్యవేక్షించారు. గ్రామాలకు సంభందించి ఏ సమాచారంమైనా వారి ద్వారానే ఉన్నతాధికారులకు చేరేది. ఇక విఆర్ఏలు గ్రామాలలో అందుబాటులో ఉండి ప్రభుత్వ కార్యక్రమాలకు సంభందించిన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంతో పాటు గ్రామాలను సందర్శించే



అధికారుల వెంట ఉండి సహకరించేవారు. అయితే, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2020 సెప్టెంబర్‌లో విఆర్‌వో, విఆర్ఏ వ్యవస్థను రద్దు చేస్తూ అసె ంబ్లీ ద్వారా ప్రత్యేక చట్టం తీసుకు వచ్చింది. రెండేళ్ళ తర్వాత విఆర్‌వోలుగా పని చేస్తున్న వారందరిని ఇతర ప్రభుత్వ శాఖలలో సర్దుబాటు చేసింది. మరో ఏడాది పాటు విఆర్ఏలను కొనసాగించిన ప్రభుత్వం 2023 ఆగస్టు 5వ తేదీన వారికి పేస్కేల్ అమలు చేస్తూ వారిని సైతం ఇతర ప్రభుత్వ శాఖలలో సర్దుబాటు చేసింది. ప్రభుత్వ నిర్ణయం పై విఆర్ఏలలో కొంత మేరకు హర్షం వ్యక్తం అయినా, విఆర్‌వోలు మాత్రం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు.

ఇతర ప్రభుత్వ శాఖలలో కి వెళ్ళినా అయిష్టంగానే పని చేస్తూ రెవెన్యూశాఖ పైననే మక్కువ పెంచుకున్నారు. అయితే, ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారులు ఉండాలని నిర్ణయించింది. రద్దు చేసిన విఆర్‌వో స్థానంలో గ్రామ పాలన అధికారి (జిపివో)ని తీసుకురావాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం ఇతర ప్రభుత్వ శాఖలలో సర్దుబాటు చేసిన పూర్వ విఆర్‌వోలు, విఆర్ఏలు రెవెన్యూ శాఖలో చేరేందుకు ఆసక్తి ఉంటే ఆప్షన్ ఇవ్వాలని ఇటీవల పేర్కొంది. ప్రభుత్వ నిర్ణయం మేరకు జిల్లాలో 312మంది విఆర్‌వోలు, 207 మంది విఆర్ఏలు తిరిగి రెవెన్యూ వ్యవస్తకు వచ్చే ఒదుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెల్సింది. అలాగే, మున్సిపల్ వార్డు ఆఫీసర్‌లుగా వెళ్ళిన మరి కొందరు విఆర్‌వోలు తిరిగి రెవెన్యూ వ్యవస్తకు రావాలని నిర్ణయించుకున్నట్లు తెల్సింది. జిల్లాలో దాదాపు 352 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ఇతర ప్రభుత్వ శాఖలకు వెళ్ళిన వారందరు తిరిగి గ్రామ పాలన అధికారులుగా వస్తే ఆపోస్టులను ప్రభుత్వం ఏవిధంగా భర్తీ చేస్తుందనే విషయమై స్పష్టత రావాల్సి ఉంది.

### -ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం
### -టివిఆర్‌వోఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్రరావు వెల్లడి



గత ప్రభుత్వం రద్దు చేసిన రెవెన్యూ వ్యవస్థను ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించడం హర్షణీయమని టివి ఆర్‌వోఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్రరావు ఆదివారం 'ప్రభాతవార్త'తో తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఇతర ప్రభుత్వ శాఖలలో బలవంతంగా సర్దుబాటు అయిన పూర్వ విఆర్‌వోలు, విఆర్ఏలను గ్రామ పాలన అధికారులుగా తిరిగి నియమించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఎంతోసంతోషదాయకమని ఆయన చెప్పారు. రెవెన్యూశాఖలో దక్కిన గౌరవం ఇతర శాకలలో దక్కడం లేదన్నారు. రెండేళ్ళుగా ఇబ్బందుల నడుమ విధులను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ సిసిఎల్ఏ నవీన్‌మిట్టల్‌కు, రెవెన్యూ ఉద్యోగుల జేఏసి చైర్మన్ లచ్చిరెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు.

# వర్షాకాలం లోపు రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

*ఖమ్మం రూరల్ ప్రభాత వార్త:*

వర్షాకాలంలోపు ఏదులాపురం మునిసిపాలిటీలో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. గుర్రాలపాడులో 2 కోట్ల 85 లక్షలతో గుర్రాలపాడు నుండి కొత్త నారాయణపురం వరకు బీ.టీ. రోడ్డు నిర్మాణం, వెంకటగిరిలో 2 కోట్ల 4 లక్షలతో వెంకటగిరి ఎస్సీ, బీసీ కాలనీ నుండి ఖమ్మం గుదిమళ్ళ జెడ్పీ రోడ్డు వరకు బిటి రోడ్డు, గుదిమళ్ళలో కోటి 95 లక్షలతో గుదిమల్ల నుండి



తొర్రివాగు డొంక రైస్ మిల్లు వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఏదులాపురం ప్రాంతంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వచ్చే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ప్రజల అవసరాల మేరకు చేయవలసిన రోడ్డు నిర్మాణ పనులకు ప్రతిపాదనలు అందించాలని



మంత్రి అధికారులకు సూచించారు. అనంతరం మంత్రివర్యులు గుదిమల్లలోని తిరుపతమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఆర్డీఓ నరసింహారావు, పంచాయతీ రాజ్ ఈఈ వెంకట్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జవాన్, జెసిబి డ్రైవర్కు 5 రోజులు జీతంలో కోత

*ఖమ్మం కార్పొరేషన్ మార్చి 23 ప్రభాత వార్త*

ఖమ్మం నగరపాలక సంస్థలో పని చేస్తున్న 29వ డివిజన్ జవాన్ వెంకటేశ్వర్ల, రిదితీ డ్రైవర్ బాబు లకు సంబంధించి నిరక్ష్య వ్యవహారంపై చర్యలు తీసుకోబడ్డాయి. సానిటరీ సూపర్వైజర్ సూచించిన విధంగా 29వ డివిజన్లో చెత్త తొలగింపు పనిని చేయాల్సిన ఇరువురు, ఆ



పనిని పక్కనపెట్టి ప్రైవేట్ ఫ్లాట్‌లో వ్యక్తిగత పనులు చేస్తున్నారు. అధికారిక విధులను నిరక్ష్యంల్లి చేసిన కారణంగా, సానిటరీ సూపర్వైజర్ ఆదేశాల మేరకు జవాన్ వెంకటేశ్వర్ల, రిదితీ డ్రైవర్ బాబు ఇద్దరికీ ఐదు రోజుల జీతం కోత

## బిసి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: మట్టా



*తల్లాడ, మార్చి 23, ప్రభాతవార్త*

బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కల్పించి, అసెంబ్లీలో కూడా బిల్లు ఆమోదించడంతో తల్లాడ మండల బిసి కమిటి ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌బి గార్డెన్‌లో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు ముఖ్యమంత్రి, మంత్రులు తుమ్మల, పొంగులేటి, భట్టి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చిత్రపటాలకు జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మంత్రి తుమ్మల తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు మానిపెస్టోలో ప్రకటించిన విధంగా బిసిల రిజర్వేషన్‌ను పెంచి చారిత్రాత్మకంగా అమలుచేయడంతో పాటు బిల్లు ఆమోదించడంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేసిందని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసిల మద్ధతు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, జక్కంపూడి కిషోర్, గోవిందు శ్రీను, బిసి సంఘం అధ్యక్షుడు గోగుల రాఘవ, కోసూరి వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, అన్నెం కోటిరెడ్డి, పోతురాజు కోటయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌కు నేషనల్ కౌన్సిల్ అవార్డు అందజేత



*తల్లాడ, మార్చి 23, ప్రభాతవార్త*

సామాజిక కార్యక్రమాలు చేస్తున్న మా రత్తమ్మ సొసైటీ చైర్మన్ ఇస్నేపల్లి శ్రీనివాస్‌కు పాండిచ్చేరి యునైటెడ్ నేషన్ కౌన్సిల్ అవార్డు అందజేసి సన్మానించారు. తల్లాడ మండలంతో పాటు వివిధ మండలాల్లో తల్లి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేస్తున్న శ్రీనివాస్ సేవలను గుర్తించి కేంద్ర పాలిత ప్రాంతమైన పాండిచ్చేరి యునైటెడ్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తమిళనాడు సీఎం స్టాలిన్ సోదరుడు దేవేందర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గోపి కర్ణన్, గణేష్, మౌనిక, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం చేసుకున్న భద్రతా బలగాలు

*చర్ల, ప్రభాతవార్త :*

ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలోని మర్కన్‌గూడ, మెట్టగూడ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు దాచిఉంచిన భారీ ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ద్యూలెడ్ క్యాంపు పరిధిలోని మార్కన్‌గూడ అటవీ ప్రాంతంలో నక్సల్స్ ఆయుధ సంపతిని నిల్వ చేశారని సమాచారం అందుకున్న భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు మావోల డంప్‌ను గుర్తించి వెలికి తీశారు. ఈ సోదాల్లో ఆరు తుపాకులు, 18 బీజీఎల్ (బారెల్ గ్రెనేడ్ లాంచర్) సెల్‌లు, సెల్‌ఫోన్‌లు, డిటోనేటర్‌లు, సెమీకండక్టర్ సర్క్యూట్‌లు, ఇనుక ఊసలు, నక్సల్స్ సాహిత్యాలు, యూనిఫాంలు, కిట్ బ్యాగులు, ఇతర పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. మరియు మెట్టగూడ అడవుల్లో మరో డంప్ స్వాధీనమైంది. వీటిలో 3 తుపాకులు, 2 బీజీఎల్ రౌండ్లు, 6 కంట్రీమేడ్ రైఫిల్‌లు, 6 డిటోనేటర్‌లు, 100 గ్రాముల గన్‌పౌడర్, స్టీల్ పైపులు, నక్సలైట్ జెండాలు, కంట్రీమేడ్ బాంబు, మిక్సర్‌జార్, ఇతర వస్తువులను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆ ప్రాంతంలో మావోయిస్టులు డంప్‌ను ఏర్పాటు చేయడం వెనుక పెద్ద పన్నాగమే పన్నినట్లు తెలుస్తుంది. సెర్చ్ ఆపరేషన్‌కు వచ్చే భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని వారిపై దాడి చేసేందుకే ముందస్తుగా పథకం ప్రకారం ఆ ప్రాంతంలో దాచి ఉంచినట్లు తెలిసింది. ఈ సోదాల్లో డీఆర్‌జీ, సీఆర్‌పీఎఫ్, 203 కోబ్రా కార్స్ప మరియు 131 కోబ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో సోదాలు చేశారు.

# మూడు రోజుల్లో మాడవీధులకు స్థల సేకరణ ప్రక్రియ పూర్తి చేస్తాం

## -శ్రీరామనవమి రోజున సీఎం చేతుల మీదుగా మాడవీధుల పనుల విస్తరణ పనులకు ప్రారంభోత్సవం

## -భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## -శ్రీరామనవమి ఏర్పాట్లపై సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

<u>*భద్రాచలం, ప్రభాతవార్త :*</u>

ఏప్రిల్ 6 మరియు 7 తేదీలలో జరుగు శ్రీరామనవమి మరియు మహా పట్టాభిషేకానికి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలనిరాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో శ్రీరామనవమి మరియు పట్టాభిషేకం ఏర్పాట్ల పై మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్








శ్రీరామనవమి ఏర్పాట్లకు వివిధ శాఖల ద్వారా చేపడుతున్న పనులు మరియు తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి శ్రీరామనవమికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎండ వేడి అధికంగా ఉన్నందువలన భక్తులకు శ్రీరామనవమి పందిరిలో పాటు గుడి పరిసర ప్రాంతాలు చుట్టూ త్రాగునీటి ఏర్పాటు మరియు మజ్జిగ ప్యాకెట్లు భక్తులు కు అందించాలని ఆదేశించారు. నిరంతరం విద్యుత్ సరఫరా జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. వైద్య శాఖ సిబ్బంది అవసరమైన మందులు మరియు అంబులెన్స్ ల ను సిద్ధంగా ఉంచాలని అవసరమైతే వేరే జిల్లాల నుండి అదనంగా సిబ్బందిని డిప్యూటేషన్ పై తీసుకోవాలని ఆదేశించారు. వైద్య శాఖ లో అనుభవజ్ఞులైన సిపిఆర్ నిపుణులను నియమించాలని ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బంది అవసరమైన ఫైర్ ఇంజన్లను సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్సైజ్ అధికారులు ఉత్సవాల సమయంలో మద్యం షాపులు మూసి వేయించాలని ఆదేశించారు. ఈసారి శ్రీరామనవమి వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని దానికి తగినట్లుగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీరామనవమి వేడుకలకు ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతారని మంత్రి తెలిపారు. మూడు రోజుల్లో మాడవీధుల విస్తరణకు అవసరమైన స్థల సమీకరణకు డబ్బులు చెల్లించి, శ్రీరామనవమి రోజున ముఖ్యమంత్రి చేతుల మీద గా మాడవీధుల విస్తరణ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమం చేపడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో దామోదర్ రావు మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

---

## విప్లవ వీరులు భగత్ సింగ్,రాజగురు,

# సుఖదేవుప్ లకు విప్లవ జోహార్లు

<u>*చుంచుపల్లి, మార్చి 23 - ప్రభాతవార్త:*</u>

భగత్ సింగ్,రాజగురు, సుఖదేవులు తమ నిండు ప్రాణాలను అర్పించి భారత ఉపఖండాన్ని ప్రభావితం చేసిన భారత విప్లవ వీరుల స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి, హిందూ మతోన్మాధ ఫాసిజానికి, కులతత్వానికి, పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా లౌకికవాదం, సోషలిజం కోసం పోరాటాన్ని కొనసాగించాలని భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్, రాజగురు సుఖదేవ్ ల కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ... స్వతంత్ర సమరానికి భగత్ సింగ్ ఒక స్ఫూర్తి చిహ్నమని భగత్ సింగ్ ఆయన సహచరులు రాజ గురు సుఖదేవుల జీవితంలో అసాధారణమైన త్యాగ



నిరతితో ప్రాణాలర్పించారని కొని ఆడారు. సామ్రాజ్యవాదం పై రాజీ పడకుండా మతతత్వాన్ని, కులతత్వాన్ని తుదికంటా వ్యతిరేకించి, బూర్జువా,భూస్వాముల పాలనను గట్టిగా తిరస్కరించి భారత సమాజానికి ఏకైక ప్రత్యామ్నాయమైన మార్క్సిజం పట్ల,సోషలిజం పట్ల దృఢమైన విశ్వాసాన్ని కలిగిన భగత్ సింగ్ లాంటి మహా మేధావిని దేశం కోల్పోవడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గారాసి వెంకన్న, బాబు క్యాంప్ సిపిఐ నాయకులు అల్లాకొండ కోటి, జోగా అమ్మలు, క్రాంతి, చుంచుపల్లి మండల కౌన్సిల్ సభ్యుడు ఎండీ బాబ్జి గారు, ఎన్ కె నగర్ మాజీ సర్పంచ్ బాధవత్ రాంజీ గారు,రాంనగర్ సిపిఐ నాయకులు భాగం హనుమంతరావు గారు,మాజీ వార్డ్ మెంబెర్ కిట్టు గారు,బాబుక్యాంప్ యూత్ ముషు, కౌశిక, శంకర్. గాంధీకాలనీ సిపిఐ నాయకులు నగేష్ గారు,గాంధీ కాలనీ యూత్ తదితర మండల నాయకత్వం పాల్గొన్నారు.

---

## 29వ తేదీలోపు ఆస్తిపన్ను బకాయిలు చెల్లించాలి

### - మున్సిపల్ కమిషనర్ సుజాత

<u>*కొత్తగూడెం, మార్చి 23 - ప్రభాతవార్త:*</u>

కొత్తగూడెం మున్సిపాలిటీకి 2024-25 ఆర్థిక సంవత్సరంలో సంబంధించి ఈ నెల 23వ తేదీ వరకు ఆస్తి పన్నులు 60 శాతం వసూలు చేయడం జరిగిందని, మిగిలిన 40 శాతం ఆస్తి పన్ను బకాయి దారులు వెంటనే ఈ నెల 29వ తేదీ లోపు చెల్లించి పట్టణాబివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సూజత సూచించారు. లేనియెడల బకాయిదారుల పేర్లు జంక్షన్ల వద్ద పబ్లిక్ ప్రదేశాల్లో ప్రదర్శించడం జరుగుతుంది. అలాగే వారి ఆస్తులు పురపాలక సంఘం 2019 చట్టం ప్రకారం జప్తు చేయబడుతుందని, ఈ నెల 31వ తేదీ వరకు అన్ని రోజుల్లో సెలవు రోజుల్లో కూడా మున్సిపల్ కార్యాలయంలో పన్నులు స్వీకరించబడుతుందని, ఎవరైనా ఇండ్లు, నిర్మాణాలు శిధిలావస్థలో నిరుపయోగంగా ఉండి పన్నులు వస్తుంటే ప్పటి వరకు ఉన్న పన్నులు ఈ నెలలోపు కడితే వచ్చే ఏడాది నుంచి పన్నులు రాకుండా చేయవచ్చని, పట్టణ ప్రజలరూ వెంటనే పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ఉపవాస దీక్షలు సామరస్యానికి దాతృత్వానికి ప్రతీకలు

<u>*కొత్తగూడెం, మార్చి 23 - ప్రభాతవార్త:*</u>

ధార్మిక చింతనకు వెల్లివిరిసే ఆధ్యాత్మిక పరిమళాలు కఠిన



నియమనిష్టలతో ఉపవాస దీక్షలు సామరస్యానికి దాతృత్వానికి దానధర్మాలకు ప్రతీక రంజాన్ మాసం అని రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీూమ్ ఖురేష అన్నారు. ఈరోజు రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీూమ్ ఖురేషి కార్యాలయంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం మైనార్టీ నాయకులు జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఖమర్, రంజాన్ అలీ, అధ్యక్షులు..అమీర్ ఖాద్రి. షామీవుద్దిన్, సోషల్ ఆర్గనైజర్ ఎండి అన్వర్, సయ్యద్ ఫైజుద్దీన్,ఎండి ఫరీద్, బాబు జాని ఖాన్, హుస్సేన్, సయ్యద్ తాజుద్దీన్, యాకుబ్ ఖాద్రి,ఎండి హమీద్,ఎండి జమాల్, పాల్గొన్నారు.

---

## మహానీయులను స్మరించుకుంటూ

# మొక్కలు నాటిన విశ్వామిత్ర చౌహాన్

<u>*చుంచుపల్లి, మార్చి 23 - ప్రభాతవార్త:*</u>

పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిరంజీవి మూడు విశ్వామిత్ర చౌహాన్ చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ ఆవరణంలో సిపిఐ పార్టీ మండల అధ్యక్షులు వాసిరెడ్డి మురళితో కలిసి భగత్ సింగ్ సుఖదేవ్ రాజ్ గురు వర్ధంతి సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకుంటూ మామిడి మొక్కలు నాటారు ఈ సందర్భంగా వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ అతి చిన్న వయసులో దేశం కోసం ప్రాణాలు అర్పించి దేశానికి స్వాతంత్రం రావడం కోసం అసువులు



బాసిన ఉద్యమ వీరులు ముగ్గురు అని ఊరిని సైతం ముద్దాడుతూ చివరి కోరికలో కూడా దేశమే మా ఊపిరి అని నినదించి మాతృభూమి కోసం మరణానికి సైతం వెనకాడలేదని అటువంటి గొప్ప వీరులను స్మరించుకొని ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ తో కలిసి మొక్కలు నాటడం గొప్ప అనుభూతి అని అన్నారు పర్యావరణ పరిరక్షణ కొరకు చిన్నారి చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో భాగస్వాములు అవ్వాలని అన్నారు సమాజానికి ఉపయోగపడే ప్రతి పనిలో యువత ముందుండాలని కోరారు.